సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

శనివారం • 3 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 215 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



అబ్బో.. అనకాపల్లి ఎక్సైజ్ సారు..!

వైన్‌షాపుల్లో 'లక్ష'నంగా మూతమార్పిడి మద్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ నకిలీ మద్యం ఏరులైపారుతున్న మరోప్రాంతం అనకాపల్లి సర్కిల్. ఇక్కడి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వడ్డి రవికుమార్ సారథ్యంలో మొత్తం 31 వైన్‌షాపులు, నాలుగు బార్లుకుగాను 70 శాతం మద్యం దుకాణాల్లో నకిలీ మద్యాన్ని బహిరంగంగా విక్రయిస్తున్నారు. అయినప్పటికీ జిల్లా అధికారులు కళ్ళు మూసుకున్నారు. మూతల మార్పిడిని అమలు చేయడం ద్వారా లక్షలాది రూపాయల నెల మామూళ్లు దండుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా శిక్షించే సంస్థలు నోరెళ్ళబెట్టుకుని కూర్చున్నాయి. తొలిసారి ఈ మూతమార్పిడి మద్యం శ్రీకాకుళం జిల్లా వీరఘట్టంలో పట్టుకున్నారు. ఈ ముఠాలో మీసాల తిరుమలరావు, మసాల ఈశ్వరరావు, లాకేటి వెంకటరమణ, విశాఖపట్నం జిల్లా అచ్చుతాపురం మండలం మునగపాకలోని టంకాల అనంత రామనర్సింగరావులు వున్నారు. వీరఘట్టంలోని జనతావైన్స్‌లో పనిచేసే మాచర్ల అనిల్‌బాబు, దళారి కామిని నాగరాజు, మూతలు తయారు చేసే హైదరాబాద్‌ని కంపెనీ స్వాతి ఇండస్ట్రీస్ యజమాని గంజి శ్రీనివాస్, మూతలను తరలించిన లక్ష్మీరోడ్ వేస్ యజమాని వాడేపల్లి సూర్యనారాయణ, మూతలపై బ్రాండెడ్ కంపెనీల ముద్రలు వేస్తున్న చల్లా చంద్రశేఖర్ రెడ్డి నిందితులుగా వున్నారు. అయితే మునగపాకలో అరెస్టయిన బాబువైన్ యజమాని టంకాల అనంత రామనర్సింగరావును శ్రీకాకుళం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఇచ్చిన లీడ్‌పై అరెస్టు చేసి బాబు వైన్స్‌ను అనకాపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వడ్డి రవికుమార్ అరెస్టు చేశారు. అయితే రామనర్సింగరావు మూడు రోజుల్లో బెయిల్‌పై బయటకు వచ్చేశాడు. ఇక్కడ గమ్మత్తు ఒకటుంది. ఇంతపెద్ద భారీ మూతల స్కామ్‌లో పట్టుబడ్డ రామనర్సింగరావుకు మరో మూడు వైన్ షాపులు కొండకర్ల, మునగపాక ల్లోనేవున్నాయి. కొండకర్లలో నాయుడు వైన్స్, మునగపాకలోనే పరదేశమ్మ వైన్స్, మాణిక్యమ్మదేవి వైన్స్ రామనర్సింగరావుకు చెదినవే. ఈ విషయం అనకాపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వడ్డీ రకవిమార్‌కు స్పష్టంగా తెలుసు. అయినప్పటికీ వాటి జోలికి సదరు సి.ఐ. పోలేదు. వీటిని సీజ్ చేయకుండా వుండడానికి దాదాపు పదిలక్షల రూపాయలు చేతులు మారాయన్న

మిగతా 2లో ▶

రంగుల్లో హాయ్.. హాయ్..



యువత జోరు.. జనం హుషారు.. శుక్రవారం హోలీ వేళ నగరం రంగులమయమైంది. ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ వీధుల్లో తిరుగుతూ యువత సందడి చేసింది. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా రంగుల లోకంలో విహరించారు. స్టెప్పులేస్తూ ఉర్రూతలూ గించారు. రెయిన్ డ్యాన్సులు, సముద్ర స్నానాలతో ఉల్లాసంగా గడిపారు. ఒకరికొక్కరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని నిజం చేస్తూ అన్ని వర్గాల ప్రజలు రంగుల్లో మునిగితేలారు. బీచ్ రోడ్డు, తెన్నేటి పార్కు, సీతమ్మధార, ఎంవీపీ కాలనీ, ఏయూ, సిరిపురం తదితర ప్రాంతాల్లో యువత కేరింతలతో హోలీ సంబరం అంబరాన్నింటింది.

- న్యూస్‌లీడర్, విశాఖపట్నం

హోలీ వేళ అపశృతి

బాలుడ్ని పొట్టనపెట్టుకున్న బీచ్ • దొండపర్తిలో విషాదం



విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: నగరంలో శుక్రవారం జరిగిన హోలీ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. అంతవరకు సరదాగా సహచర స్నేహితులతో ఆడుతూ,పడుతూ బీచ్‌లోకి దిగిన బాలుడ్ని రక్కాసి కెరటం ఎత్తుకుపోయింది. దీంతో అంతవరకు సందడిగా వున్న బీచ్ శోకసముద్రాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళితే... హోలీ సందర్భంగా శుక్రవారం వయస్సుతో సంబంధం లేకుండా చిన్న,పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి రంగులు పూసుకుంటూ సందడి చేశారు. వేడకల్లో భాగంగా నగరంలోని దొండపర్తి ప్రాంతంలోని కుమ్మరివీధికి చెందిన సాయి(14) రైల్వే గ్రౌండ్స్‌లో ఆడుకుంటానని తన ఇంట్లో వారికి నమ్మబలికి, తన స్నేహితులతో

మిగతా 2లో ▶

వెండి తెర ఆగింది

- ఐదు రాష్ట్రాల్లో సినిమా ప్రదర్శనల నిలిపివేత
- డిజిట్ల సర్వీస్ ప్రొవైడర్ల వైఖరిపై నిరసన
- ప్రాంతీయ చిత్రాలకు వీపీఎఫ్ తగ్గించడం లేదని ఆందోళన
- వీకెండ్‌లో దూరం కానున్న వినోదం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరుకు నిరసనగా ఐదు రాష్ట్రాల్లో శుక్రవారం సినిమా థియేటర్లు మూతపడ్డాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో సినిమాల ప్రదర్శనను నిలిపివేశారు. విశాఖ నగరంలో మల్టీప్లెక్స్‌లు సహా మొత్తం 44 సినిమా థియేటర్లు వున్నాయి. జిల్లాలో 25, ఉత్తరాంధ్రలో దాదాపు 150 సినిమా హాళ్లున్నాయి. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు... భారంగా మారిన వర్చువల్ ప్రింట్ ఫీజు (వీపీఎఫ్) తగ్గించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం నుంచి థియేటర్లను మూసివేయాలని దక్షిణాది రాష్ట్రాల సినిమా నిర్మాతల మండలి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నిర్ణయించింది. సినిమా ప్రారంభంలో, మధ్యలో వేస్తున్న యాడ్స్‌ను ఎనిమిది నిమిషాలకు పరిమితం చేయాలని, ప్రతి సినిమాతో రెండు కొత్త సినిమా ట్రైలర్స్ ఉచితంగా ప్రదర్శించాలని కూడా జేఏసీ డిమాండ్ చేస్తోంది. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు సంయుక్తంగా

మిగతా 2లో ▶

ఎవరికి మెంటల్

ఆసుపత్రి నుంచి మహిళా పేషెంట్ "మిస్సింగ్"

రోగులు ఆసుపత్రులోను...వైద్యులు స్వంత పనుల్లోను...

చికిత్సకై వచ్చిన పేషెంట్లను పట్టించుకోని వైద్యులు • త్రీటౌన్ స్టేషన్‌లో ఆమె కొడుకు ఫిర్యాదు



విశాఖ క్రైం న్యూస్‌లీడర్: కొందరి పిచ్చి మరికొందరికి ఇబ్బందులు పాలుచేస్తుందని వేరేగా చెప్పనక్కర్లేదు.. అది పాపం వారి మానసిక పరిస్థితి, అనారోగ్యమని చెప్పాలి. అయితే చదువుండి, తెలివుండి.. ఉన్నతమైన పదవి వుండి..బాధ్యతగా వ్యవహరించాల్సిన వైద్యులు పేషెంట్‌ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిని మరి ఏమంటారో వేరేగా చెప్పనక్కర్లేదు.వీరి మూలంగా ఒక అమాయక మహిళా పేషెంట్ సుదూర ప్రాంతం నుంచి వైద్య సేవలకని వచ్చి మహానగరంలో ఎక్కడి తప్పిపోయిన సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విషయానికొస్తే..... ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు చుట్టపక్కల జిల్లాలు, అటు ఒరిస్సా రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రతిష్టాత్మకమైన విశాఖ మానసిక ఆసుపత్రికి నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. కేజీహెచ్ స్థాయిలో సేవలు అందించాల్సిన విశాఖ మెంటల్

మిగతా 2లో ▶



12 మంది మావోయిస్టుల హతం

ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిటిషన్



భద్రాద్రి: తెలంగాణ–చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో శుక్రవారం తెల్లవారు జామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రాద్రి జిల్లా చర్ల మండలం తొండపాల్ వద్ద పోలీసులకు మావోలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొండపాల్ అటవీ

మిగతా 2లో ▶

భూ కుంభకోణంకు ఐఏఎస్‌ల సహకారం

హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపి నిగ్గు తేల్చాలి

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మూర్తియాదవ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ నగరంలో అత్యంత విలువైన భూములు అన్యాక్రాంతం అయిన వ్యవహారంలో ప్రభుత్వ పెద్దలుతో పాటు, పలువురు ఐఏఎస్‌ల పాత్ర కూడా వుందని

మిగతా 7లో ▶





సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్

విశాఖపట్నం | శనివారం 3-3-2018 | *Minimum 1 week* | రోజుకి రూ.40/- మాత్రమే *Size : 1x3*

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.
జీతం 10 వేలు నుండి
బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
పెదవాల్తేరు జంక్షన్ నందు ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్స్ కావలెను.
72077 20727
11362 27/2 -06/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిది
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

3 లక్షల పెట్టుబడితో
(2 ½ సెంట్ల భూమి రిజిష్ట్రేషన్)
30 లక్షలు వరకూ పొందే అవకాశం.
(10 శ్రీ గంధం, 8 ఎర్ర చందనం మొక్కలతో), 10 నుండి 12 సం॥ లలో
KHAN SHAIK, CEO
DHATTRI PROMOTERS & DOVELOPERS
Muralinagar jn., Vsp-7
9000928636,9133998820
11363 28/2 -07/3

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

చ॥ గ॥ 4,499/-రూ. లకే
విజయనగరం దగ్గరలో అలమండ వద్ద మీ సొంత ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. స్పాట్ రిజిష్ట్రేషన్, లోన్ సౌకర్యం.
82977 62042
11359 25/2-04/3

కావలెను
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో జాబ్ చేయుటకు అనుభవం గల టెలీకాలర్స్ (F) కావలెను.
జీతం : 7000/- 10,000/- వరకు.
88867 35278
95739 74621
9599 24/2-03/3

కావలెను
అక్కయ్యపాలెంలో గల ఆఫీసు నందు పనిచేయుటకు ఆఫీసు బోయ్స్ - 2 కావలెను.
9246612502, 0891-2532279
11365 1/3 - 8/3

కావలెను
నెట్ వర్క్ మార్కెటింగ్‌లో ఫుల్/పార్ట్ టైం పనిచేస్తూ మంచి ఆదాయం సంపాదించడానికి అభ్యర్థులు కావలెను.
99660 55830
11429 28/2-7/3

కావలెను
ఆటో డ్రైవర్ కమ్ హెల్పర్ కావలెను.
జీతం : 8500/-
94416 81757
11428 28/2-7/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1500/-లతో గోవా యాత్ర
మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11065 22/2 - 09/3

CALL REALTOR
అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ , ఇండిపెండెంట్ హౌసెస్, ఓపెన్ వుడా ప్లాట్లు, బ్యాంక్ లోన్ విశాఖ సిటీ పరిధిలో రీజనబుల్ రేట్లకే మేము అందించగలము. మా ప్రత్యేకత : మీ సమయం, ధనం వృధా కాకుండా మీ వద్దకే అన్ని వివరములతో మా సిబ్బంది వచ్చి తెలియపరచెదరు. వివరాల కొరకు సంప్ర॥
73867 67503
70326 23078
11361 25/2-4/3

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిష్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11358 24/2-03/3

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11067 24/2-03/3

పార్లర్ స్టాఫ్ కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
• క్యాషియర్ • స్టాల్ బోయ్స్
• వంట మాస్టర్ • క్లీనర్స్
94405 55623
11070 27/2 -06/3

రిటైర్డ్ ఉద్యోగులు కావలెను
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగంలో మరియు ప్రైవేట్ సంస్థలలో రిటైర్ అయిన (స్త్రీ/పు) ఉద్యోగులు కావలెను.
మీ అనుభవంనకు మా చిరు గౌరవం
KHAN C.E.O Dhattri Promoters & Developers Murali Naga, Birla jn., vizag
90009 28636
96401 86786
11360 25/2-4/3

ఉద్యోగ అవకాశాలు
ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో పనిచేయుటకు మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్, కొరకు స్త్రీ/పురుషులు ఉద్యోగులు, రిటైర్డ్, వ్యాపారంలో ఎక్స్‌పీరియన్స్ కిలిగిన 30+ కావలెను.
మీ అర్హతను బట్టి ఆదాయం.
94405 59401
11502 26/2-05/3

న్యూమరాలజీ
విద్యార్థుల పేర్లు న్యూమరాలజీ ద్వారా సవరించుకుని, విద్యా, ఉద్యోగ వ్యాపారాలందు అభివృద్ధి సాధించుటకై సంప్రదించండి.
శ్రీనివాస సాయి, డైమండ్ పార్కు వద్ద, ద్వారకానగర్ 2వ లైన్, వైజాగ్
ఫోన్ : 81791 66777
11071 28/2-7/3

BUSINESS OFFER
P/F RBI అండర్‌లోని NBFC (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ) కేటగిరిలో రిజిష్టర్ అయిన NEW SHOP కంపెనీలో కేవలం రూ॥ 500/- పెట్టుబడితో లక్షలు సంపాదించు అవకాశం.
73308 37549
11072 28/2-7/3

PLOTS FOR SALE
నెలకు 5000/- EMI తో Vuda Plot 12/30 నెలల వాయిదాల్లో కొత్తగా నిర్మించబోయే బోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి అతి దగ్గర్లో చ॥గ॥ 5800/- బుకింగ్ రూ.20,000/-
99481 48009
98489 65432
11364 28/2-7/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 ysears A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11366 1/3 - 8/3

కావలెను
మల్టీ కలర్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
93485 50909

కావలెను
సుజాతనగర్, కంచరపాలెం, మర్రిపాలెంలో బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, కుక్స్ క్లీనింగ్ బాయ్స్ కావలెను
74167 92939
89192 15015
11501 25/2-4/3

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
- కుక్ (స్త్రీలు)
- అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)

జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖపట్నం
93934 54556
11059 16/2-3/3

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్ మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11076 2/3-17/3

PLOT FOR SALE
విశాఖపట్నంలోని పకీరు తకియా పంచాయితీలో జగ్గరాజుపేట గ్రామంలో ఒక్క ప్రక్క దువ్వాడ విజ్ఞాన కళాశాల, ఇంకో ప్రక్క ఆర్టీసీ కాలనీ, ఎదురుగా ఎస్.టి.బి.ఎల్ కంపెనీల మధ్యన 8 సెంట్లు (400 గజాలు) స్థలం, రిజిష్టర్ విలువకే అమ్మకమునకు కలదు.
70756 94766
73826 02960
11423 25/2-4/3

విజయనగరం జిల్లా నెల్లిమర్ల టౌన్‌లో రామతీర్థాలు జంక్షన్ వద్ద రిజిష్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగల ప్రక్కలైనులో ఇల్లు అద్దె + (తనఖా) + అమ్మకమునకు కలదు.
91608 23872
11431 1/3 - 8/3


పరీక్షలొచ్చేసాయి
మీ పిల్లలు పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఉచిత కౌన్సిలింగ్, రక్ష సరస్వతి పూజలో పాల్గొనండి.
శ్రీ రుద్రా జ్యోతిషాలయం
98481 84660
11074 1/3 - 8/3

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిష్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

కావలెను
వెంకోజీ పాలెం
షీలానగర్
ఆటోనగర్
గాజువాక
శ్రీ నగర్
యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
అర్హత : టెన్త్ (పాస్/ఫెయిల్)
హేమ శ్రీ దుర్గా సెక్యూరిటి
96039 96036
81427 08899
0891 - 2768898
11503 27/2 -06/3

వెంటనే కావలెను
ఎటువంటి బాదరబందీ లేనివారు సీతమ్మధార ఏరియా లోని ఇంట్లో వుండి వంట చేసి ఇల్లు చూసుకొనుటకు వంటమనిషి కావలెను
98663 19393
11367 1/3 - 8/3



లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటిజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11058 16/2-3/3

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11073 1/3 - 8/3

20-3-18 : శ్రీలంక
6 రోజులు టిక్కెట్టు : రూ.38,500
28-3-18 : ముక్తినాథ్
10 రోజులు , టిక్కెట్టు : రూ.23,500
18-5-18 : 1st Batch
01-6-18 : 2nd Batch
18-6-18 : 3rd Batch
బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృతసర్, ఢిల్లీ.
టిక్కెట్టు : రూ.18,500
2-5-18 : 4 జ్యోతిర్లింగాలు
సోమనాథ్, నాగేశ్వరం, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, రెండు ద్వారకలు : హరిద్వార్, ఋషికేష్
12 రోజులు : టిక్కెట్టు రూ.14,500
మా తదుపరి యాత్రలు
అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి



కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028
11068 24/2-03/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018
ఆదివారం
వేదిక :
కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

హోమియో
చర్మ,కీళ్లు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

వైద్యరాజ్ ఔషధశాల
కేరళ ఆయుర్వేద పంచకర్మ సెంటర్
మా ప్రత్యేకతలు
ఆయుర్వేద రెజువినేషన్ థెరపీ & అన్ని రకముల చికిత్సలు కలవు. సాంప్రదాయ పద్ధతిలో, ప్రత్యేక శ్రద్ధతో చికిత్స చేయబడును.
నిపుణులైన కేరళ డాక్టర్లు, థెరపిస్టులచే చికిత్స చేయబడును.
సీనియర్ కేరళ వైద్యులు
డా॥ కె.ఎం.ఉన్నికృష్ణన్, DAM గారు ఈ నెల 3,4 మరియు 5వ తేదీల్లో మా ఔషధశాల యందు అందుబాటులో ఉండును.
సీనియర్ వైద్యుల అపాయింట్‌మెంట్ కొరకు ఈ నెంబర్లను సంప్రదించగలరు.
90305 68264
76758 61446
డోర్. నెం.58-14-56/1/1, జర్నలిస్టు కోలనీ, రైతు బజార్ దగ్గర,P.F. ఆఫీస్ వెనుక, మర్రిపాలెం వుడా లే-అవుట్, విశాఖపట్నం-19. ఫోన్ : 0891-2568264
www.vaidyarajayurvedic.com
11075 1/3 - 8/3

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT
ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ViVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లేబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11069 26/2 - 5/3

వెండి తెర ఆగింది

(మొదటి పేజీతరువాయి)

డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరును నిరసించారు. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు (క్యూబ్, యూ ఎఫ్‌వో సంస్థలు) ఏర్పాటు చేసిన కొన్నాళ్ల తర్వాత వర్చువల్ ప్రింట్ ఫీజు (వీపీఎఫ్)ను తీసేయాల్సి ఉంది. అమెరికాలో పూర్తిగా తీసేశారు. మన దేశంలో ఇప్పటికీ వసూలు చేస్తున్నారు. ఉత్తరాదిలో కొన్ని చోట్ల ఎక్కువ, మరికొన్ని చోట్ల తక్కువగా.. దక్షిణాదిలో ఎక్కువగా రేటు వసూలు చేస్తున్నారు. అసలు దక్షిణాదిలో ఈ ఫీజును పూర్తిగా తీసేయాలని డిమాండ్ చేశారు. ఆంగ్ల సినిమాలకు వీపీఎఫ్ వసూలు చేయని డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రాంతీయ చిత్రాలకు ఎందుకు వసూలు చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఒకవైపు హోలీ సెలవు, వారాంతం ముందు థియేటర్లు మూసివేస్తుండడంతో సినీప్రియులు నిరాశకు గురయ్యారు. కొంతమంది వీకెండ్ సరదాగా గడిపేందుకు ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్నారు. బంద్ దృష్ట్యా వారికి డబ్బులు తిరిగి ఇచ్చేయనున్నారు.

ఎవరికి మెంటల్

(మొదటి పేజీతరువాయి)

ఆసుపత్రిలో నిష్ణాతులైన వైద్యవర్గం, వైద్య పరికరాలు, సిబ్బంది కూడా వున్నారు. వీటి నిర్వహణ కోసం ప్రభుత్వం సైతం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తోంది. మానసిక సమస్యలుతో వైద్యం నిమిత్తం వచ్చే రోగులకు మానవత్వంతో ఆదుకొని వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఇక్కడ వైద్యులు, సిబ్బందిపై వుంది అయితే ఈ ఆసుపత్రులో చికిత్స కోసం నెలలు తరబడి ఇన్‌పేషెంట్‌లుగా వున్న వారి విషయాన్ని అటు వుంచితే...ఔట్ పేషెంట్‌లు విషయంలో ఇక్కడి వైద్యులు వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్‌లు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, గంటలు తరబడి వారిని ఓపీ వద్ద నిరీక్షించే విధంగా చేయడంతో అప్పటికే మానసికంగా ఇబ్బంది పడుతున్న పేషెంట్లు వీరి నిర్వాకం మూలంగా వారిలో మరింత రోగం ముదురుతోంది. వారిని కట్టడచేయడానికి సంబంధిత రోగి కుటుంబీలకు తలప్రాణం తోకకొస్తోంది. ఈ పరిస్థితుల్ని గమనించి వైద్యులు, సిబ్బంది సహాయ, సహకారాలు అందించాల్సింది పోయి, తమదైన శైలిలో వ్యవహరించడంతో ఇటీవల కాలంగా మానసిక వైద్యశాఖలో పలువురు మిస్సింగ్ అవుతున్న సంఘటనలు వరుసుగా జరుగుతున్నాయి. తాజాగా ఒక మహిళా పేషెంట్ మిస్సింగ్ అయిన సంఘటన సర్వత్రా ఆందోళనకు గురిచేస్తోంది. శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన చదువుల ప్రభావతి(40) మానసిక పరిస్థితి బాగోలేకపోవడంతో ఈ నెల 28 వ తేదీన చికిత్స కోసం ఆసుపత్రికి ఆమె కొడుకు వెంకటేష్ తీసుకువచ్చారు. అయితే ఆమెకు అక్కడ ఓపీలో ప్రాధమిక పరీక్షలు నిర్వహించినప్పటికీ, ఎమర్జన్సీ వార్డుకు చెందిన వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి వుంది. అయితే ఆ వార్డుకు వెళ్లేసరికి, అక్కడ సదురు వైద్యులు అందుబాటులో లేరు .ఈమేరకు బాధిత పేషెంట్ భర్త ఆరా తీయగా, ఆ వైద్యులు అక్కడేదో పదవీవిరమణ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లినట్టు సిబ్బంది శెలవిచ్చారు. దీంతో రోగితో పాటు గంటలు తరబడి అక్కడ నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో కొంతసేపటికి అకస్మాత్తుగా ప్రభావతి కనిపించకుండా పోయింది. దీంతో కొడుకు వెంకటేష్ ఆసుపత్రి ప్రాంగణమంతా కలియతిరిగినా ఫలితం లేకపోయింది. ఎంత వెతికినా దొరకకపోవడంతో తాను చేసేది లేక చివరకు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి మిస్సింగ్స్ ఇక్కడ కొత్తేమీ కాదు. రోగులు విషయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యధోరణి మూలంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగి మానసిక పరిస్థితిని అర్ధం చేసుకొని వెనువెంటనే వైద్య సేవలు అందించాల్సింది పోయి, డ్యూటీ టైంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడం, రోగులు విషయాన్ని పట్టించుకోకపోవడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విశాఖ మెంటల్ ఆసుపత్రిలో పరిస్థితుల్ని చక్కదిద్దాలని, ఇక్కడ భద్రత మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

హోలీ వేళ అపశృతి

(మొదటి పేజీ తరువాయి)

హోలీ వేడుకలు జరుపుకునేందుకు బీచ్‌కు వెళ్లాడు. ఈ సందర్భంగా అందరితో పాటు తాను కూడా బీచ్‌లో ఈత కొట్టేందుకు దిగాడు. అయితే ఒక్కసారిగా వచ్చిన కెరటం చిన్నారి సాయిని ఎత్తుకుపోయింది. దీంతో ఆయన స్నేహితులు, బీచ్ వద్ద వున్న పర్యాటకులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ భయోందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న బీచ్ సిబ్బంది అక్కడకు చేరుకుని బాలుడికి కోసం గాలించారు. చివరకు గల్లంతైన బాలుడు సాయి శవమై ఒడ్డుకు చేరాడు. మృతుడు సాయి నగరంలోని అక్కయ్యపాలెంలో ఎన్‌టి స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి అప్పలనాయుడు నగరంలో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. వాస్తవంగా వీరిస్వస్థలం విజయనగరం జిల్లా పార్వతీపురం. ఉపాధి నిమిత్తం ఆ కుటుంబం ఆరేళ్ల క్రితం విశాఖవచ్చి ఇక్కడ దొండపర్తిలోని కుమ్మరివీధిలో నివాసముంటున్నారు. ప్రమాదవసాత్తూ సాయి మరణించిన విషయాన్ని తెలుసుకొని తల్లిదండ్రులు, బంధువులు పెద్ద ఎత్తున బీచ్‌కు చేరుకున్నారు. అంత వరకు తమ కంటిముందే ఆడుకుంటూ వెళ్లిన తమ కుమారుడు తిరిగి ఇంటికి రాకుండా తిరిగిరాని లోకానికి వెళ్లారన్న సమాచారం వారిని తీవ్రంగా కలిచివేసింది. దీంతో అటు బీచ్ ప్రాంతంతో పాటు, కుమ్మరివీధిలో విషాధం చోటుచేసుకుంది. ఈమేరకు మూడో పట్టణ సీఐ ఇమ్మానియల్ రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

అబ్బో? అనకాపల్లి ఎక్సైజ్ సారు

(మొదటి పేజీ తరువాయి)

విషయం వైన్ వ్యాపారులందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ఇక్కడ 'మనీమందు' రుచిమరిగిన అనకాపల్లి సీఐ వడ్డి రవికుమార్ ఈ మూతల వ్యవహారాన్ని తన సర్కిల్ అయిన అనకాపల్లికి వ్యాపింపజేస్తే ఇలా నెలనెలా కాసులు కుమ్మచ్చునే ప్లానును వెనువెంటనే అమల పరచడం మొదలు పెట్టాడు. ఇంకేముంది అధికారి ప్రోత్సాహిస్తుంటే ఇక వైన్ వ్యాపారులు అప్పనంగా వచ్చే సొమ్మును ఒదులుకుంటారా? మూతల మార్పిడితో ఆఫీసర్స్ ఛాయిస్, ఇంపీరియల్ బ్లూ, డైరెక్టర్ స్పెషల్ బ్యాండ్‌ల ముందు అనకాపల్లి వైన్‌షాపుల్లో దిగిపోయింది. దాదాపు 70శాతం షాపుల్లో ఇప్పుడు ఈ బ్రాండ్‌లతో నకిలీ మద్యమే దొరకుతోంది. షాపు ఒక్కంటికి నెలకు పాతిక వేల రూపాయల చొప్పున అనకాపల్లి సీఐకి చెల్లించుకోవాలి. అంటే 31 వైన్‌షాపుల్లో, 4బార్లలో 70 శాతం షాపుల నుంచి వస్తున్న ఆదాయం ఎంతో చూస్తే ఎంతటి అవినీతి జరుగుతుందో అర్థం అవుతుంది. నూటికి నూరుశాతం ఎంఆర్‌పి ధరలకే మద్యం అమ్ముతున్నారనే ఖ్యాతితో అధికారుల మన్ననలు పొందుతున్న ఈ అధికారి మరోపక్క నకిలీ మద్యాన్ని ఏరులై పారిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. ఇంతఘోరం అనకాపల్లి సర్కిల్‌లో జరుగుతున్నా ఇప్పటికీ ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. మూతలు వస్తూనే వున్నాయి. మందులో కల్తీ జరుగుతూనే వుంది. కాస్త ఖరీదైన ఇంపీరియల్ బ్లూ, డైరెక్టర్ స్పెషల్, ఆఫీసర్స్ స్పెషల్ సీసాల్లో చౌకరకం మద్యం గోల్డ్‌రేస్, ఎనీటైమ్ హెవెన్స్ డోర్, బెంగళూర్ మార్ట్ వంటి మద్యాన్ని నింపేసి మూతలు బిగించి అమ్మేస్తున్నారు. దీనివల్ల ఒక్కో వైన్‌షాపు నెలకు 10 నుంచి 15లక్షల వరకూ అమ్మకాలకు సాగిస్తోంది. ప్రభుత్వానికి ఒక షాపు వల్ల వచ్చే ఆదాయం సంవత్సరానికి లక్షపాతిక వేల రూపాయలు మాత్రమే. అంతేకాకుండా బ్రాండెడ్ మద్యం అమ్మకాల ద్వారా రావలసిన ఆదాయాన్ని కూడా ప్రభుత్వం కోల్పోతోంది. ఇప్పటికైనా ఈ భారీ స్కాకుపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంటు ఉన్నతాధికారులు విచారణ జరిగి అక్రమ మద్యానికి అట్టుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

12 మంది మావోయిస్టుల హతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్న గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 12మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత హరిభూషణ్ ఉన్నట్లు తెలుస్తోంది. సంఘటనా స్థలం నుంచి తుపాకులు, స్కానర్, ల్యాప్‌ట్యాప్, రూ.41వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోల ఎదురుకాల్పుల్లో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ గాయపడటంతో హుటాహుటిన భద్రాద్రికి తరలించారు. ఎదురుకాల్పుల సమాచారం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ, ఓఎస్డీ హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి బయలుదేరారు. వారితో పాటు పెద్దయెత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుంటున్నాయి. వెంకటాపురం ప్రాంతంలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువ కావడంతో కూంబింగ్ విస్తృతం చేశారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో భారీస్థాయిలో మందు పాతరలు బయటపడ్డాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని.. అప్పటివరకు మావోయిస్టుల మృతదేహాలను సరైన పద్ధతిలో భద్రపరిచేలా ఆదేశిలించాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం హైకోర్టును ఆశ్రయించింది. మృతదేహాలకు కుటుంబసభ్యులు సమక్షంలో ఫోరెన్సిక్ నిపుణులతో శవ పరీక్ష నిర్వహించాలని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్య కేసు నమోదు చేసేలా ఆదేశాలు జారీచేయాలని పౌరహక్కల సంఘం పిటిషన్‌లో పేర్కొంది. భద్రాచలం ఏజెన్సీలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని విప్లవ రచయితల సంఘం నేత వరవరరావు పేర్కొన్నారు. మావోయిస్టులను పట్టుకొని వచ్చి తెలంగాణ, చత్తీస్‌ఘడ్ సరిహద్దులో చిత్రహింసలకు గురిచేసి చంపేశారన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌పై తక్షణమే న్యాయవిచారణ జరిపించి బాధ్యులను వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11432 02/3 -17/3

సువర్ణావకాశము
ప్రముఖ సంస్థలో 'మేనేజర్' కేడర్‌లో పనిచేయుటకు వయస్సు 30సం॥ పైబడిన స్త్రీ/పురుషులు కావలెను. రిటైర్డ్/VRS/చదువుకున్న గృహిణులు కూడా అర్హులే. ఆదాయం 30,000/- నుండి 50,000/- వరకూ సంపాదించే అవకాశం.
నిధి : 85006 92674
11368 02/3-9/3

సంచలన వార్తాపత్రిక
లీడర్

తగ్గిన గ్యాస్ ధరలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గాయి. ప్రతి నెలా మొదటి తేదీన గ్యాస్ ధరలలో హెచ్చు తగ్గులు ఉంటాయి. కాని, కొద్ది నెలలుగా గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గడం విశేషం. గృహావసరాలకు వినియోగించే సిలిండర్ ధర రూ. 690 తగ్గింది. గతనెలలో ఈ సిలిండర్ ధర రూ. 796గా ఉంది. అంటే సిలిండర్‌కు రూ.46 తగ్గినట్టయింది.

హోదా పోరు..

ప్రత్యేకహోదా కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు కొనసాగుతు న్నాయి. శుక్రవారం విశాఖలో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, రాస్తారోకోలు ప్రారంభమ య్యాయి. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు కలిసి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా రని, ప్రత్యేక హోదాపై రోజుకో మాట చెబుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసున్నారని మండిప డ్డారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, సాధించే వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయిన రాష్ట్రాన్నికి హోదా ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

- వామపక్షాల ధర్నాలు, రాస్తారోకోలు
- జాతీయ రహదారిని నిర్భందించిన కాంగ్రెస్
- సాధించేవరకు పోరాటం ఆగదు
- 5వ తేదీ నుండి ఢిల్లీలో నిరసనలు



మద్దిలపాలెం జాతీయ రహదారిపై..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



విభజనలో నష్టపోయిన ఆంధ్రారాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మద్దిలపాలెం జంక్షన్ జాతీయ రహదారిని నిర్భందించారు. ఈ మేరకు కాంగ్రెస్ పీసీస ప్రధాన కార్యదర్శి ద్రోణం రాజు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో పెట్టిన విభజన చట్టంలో అంశాలు అమలు చేయడంలో బీజేపీ పూర్తిగా విఫలమయ్యిందని మండిపడ్డారు. రాష్ట్ర విభజనలో అప్పటి ప్రధానీ ప్రత్యేక హోదా 5 సంవత్సరాలు ఇస్తామంటు 15 సంవత్సరాలు కావలని అడిగిన పెద్దలు అధికారం చేపట్టాక ఆంధ్రా ప్రజలను దగా చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో వున్న టీడీపీ ప్రభుత్వం పూటకో మాటతో స్వలాబం కోసంరాజకీయాలు చూస్తూ ఆంధ్రప్రయోజనాలును ఢిల్లీకు తాకట్టుపెట్టారని అన్నారు. మరోపక్క ప్రతిపక్షంగా వున్న వైసీపీ కేవలం రాష్ట్రప్రభ్యుతంపై తప్ప కేంద్రంపై ప్రశ్నంచిన పరిస్థితిలో వందని ఎద్దేవా చేశారు. విభజన చట్టంలో బిల్లులో వున్న అంశాలు అమలు చేయకపోతే, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, తదితర అంశాలు బీజేపీ అమలు చేయకపోతే 2019లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కటి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బెహారా బాస్కర్‌రావు, పేడాడ రమణికుమారి, పిఎస్ఎన్ రాజు, కందుల నాగరాజు,గొంప గోవింద్ చోడదాసి సుధాకర్, యర్రం శెట్టి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.


వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో

ప్రత్యేక హోదా సాధనకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు వామపక్షాలతో బహిరంగా పోరాటానికి కదిలిరావాలని టీడీపీ ప్రభుత్వాన్ని వామపక్షా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వేజోన్, విభజన చట్టంలో హామీల అమలకై రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు చేస్తున్న పోరాటంలో భాగంగా శుక్రవారం నగరంలో పలు చోట్ల ధర్నా కార్యక్రమాలు జరిగాయి. మద్దిలపాలెం, జీవీఎంసీ గాంధీ పార్కు అక్కయ్యపాలెం తదితర ప్రాంతాలలో నిరసనలు చేశారు. ఈ సందర్భంగా మద్దిలపాలెంలో జరిగిన కార్యక్రమం లో వామపక్ష నేత గంగారావు మాట్లాడుతూ ఈ నెల 5,6, 7 వ తేదీలలో ఢిల్లీలో మహా నిరసనలు చేపట్టబోతు న్నామని అన్నారు. పార్లమెంట్‌ను స్తంభింపజేసి పోరాటం ఉధృతం చేయ నున్నామని చెప్పారు. ఇంకా బీజేపీతో లాలూచిపడి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న టీడీపీ తీరు మారాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రయోజనాలకు తాము చేస్తున్న పోరాటనికి త్రీవతరం చేసేందుకు అధికార టీడీపీ కలిసిరావాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు నమ్మకద్రోహులని మండిపడ్డారు. విశాఖ రైల్వేజోన్ ఇస్తామని నాలుగేళ్ళుగా బీజేపీ నాయకులు నమ్మకద్రోహం చేశారన్నారు. ఈ ప్రాంతంలో ఎంపీగా హరిబాబు, ఎమ్మెల్యే విష్ణుకుమార్, ఎమ్మెల్సీ మాధవ్‌ను ఓట్లు వేసి ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. విశాఖ రైల్వేజోన్‌పై ఒత్తిడితేలేని ముగ్గరు నాయకులు కూడా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని స్తంబింపజేసే అయిన బీజేపీ మెడలు వంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో వామపక్ష పార్టీ నేతలు పి. మణి, వి. కృష్ణారావు, అప్పారావు, కుమారి, ఈశ్వరరావు, జె. ప్రభాకర్, కె.సురేష్, ఆర్. అప్పన్న, యుకె. నాయుడు, పి. వెంకట్రావ్, శ్రీను, బి.జగన్, ఎం. సుబ్బారావు, ఆర్. వరలక్ష్మి, జేడీ. నాయుడు, ప్రతీప్, ఆర్‌పి. రాజు, ఆర్ఎన్. మాధవి తదితరులు పాల్గొన్నారు.



మద్దిలపాలెంలో..

రాష్ట్రాన్ని స్తంభించేనా బీజేపీ మెడలు వంచుతాం



చెవిలో పువ్వులతో విద్యుత్ కార్మికుల నిరసన



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన తెలియజేశారు. . జీవిఎంసీ గాంధీ విగ్రహాం దరి చేపడుతున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేధిక ఆధ్వర్యంలో రిలేనిరహార దీక్ష శుక్రవారం పదవరోజు కొనసాగింది. ఈ మేరకు కార్మిక నేతలు మాట్లాడుతూ కాంట్రక్ట్ కార్మికులందరికీ క్రమబద్ధీకరించడం లేదా విలీనం చేయాల న్నారు. ఉద్యోగ కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై వుందని వెల్లడించారు. ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులుకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. చంద్రశేఖర్, డి. చంద్రశేఖర్, కెఎన్. మూర్తి, కె.జగదీష్, ఎ. వాసు తదితరులు పాల్గొన్నారు.



సింహాచలం లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం డోలోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరెగిస్తున్న వేదపండితులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం ఈవో కె.రామ్మోహనరావు, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

రఘువీరారెడ్డి అరెస్ట్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించేందుకు పోరాటం చేస్తున్నవారిని సీఎం చంద్రబాబు అరెస్ట్ చేయించడం దారుణమని పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా కోరుతూ విజయవాడ జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. పోలీసులు ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని పేర్కొన్నారు. చంద్రబాబు తన కేసుల కోసమే కేంద్రానికి ప్రత్యేక హోదా తాకట్టు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబుకు సిగ్గుంటే ముందు తన కేంద్ర మంత్రులు, ఎంపీలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు.

సేవే మాలక్ష్యం

స్నేహసంధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూర్తి


విశాఖసిటీ,న్యూస్‌లీడర్: వృద్ధులకు, వికలాం గులకు, అనాధలకు సేవ చేయడమే తమసంస్థ ప్రధా న లక్ష్యమని స్నేహసంధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పీవీజీకె మూర్తి తెలిపారు. శుక్రవారం వైశాఖి జల ఉద్యానవనంలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవ వేదు కలకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 60సంవత్సరాలు పైబడిన వృద్దులకోసం ఈసంస్థను 2004సంవత్సరంలో కేవలం అయిదుగురు సభ్యులతో ప్రారంభంచా మన్నారు. ఇప్పటికి 600 మంది సభ్యులున్నారని తెలిపారు. 14వ వార్షి కోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఏజ్ కేర్ ఫౌండేషన్ సహకారంతో నగరంలో మురికివాడలు, పేదవారు వుండే ప్రాంతాలను గుర్తించి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి, మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతినెల 25రోజుల పాటు నిరవదికంగా ఈకార్యక్రమం చేస్తామన్నారు. నారాయణసేవ పేరుతో నగరంలో వున్న ప్రియధర్శిని, ప్రేమసమాజం, సెంట్‌జోసఫ్, విజయసాయిచారి టబుల్‌ట్రస్టు, లెప్రసీ కేంద్రంలలో నెలకొక్కసారి ఒక్కోప్రదేశంలో ఆట, పాట, మాట చేస్తూ రోజంతా వారితో గడుపుతూ వారు అనాధలనే భావన కలుగకుండా మేము న్నామంటూ భరోసా కల్పించే కార్యక్రమం చేస్తామన్నారు. సంస్థ సభ్యులకు ప్రతినెల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వమిస్తామన్నారు. ఈకార్యమ్రంలో అధ్యక్షుడు ఎంవి.రమణ, కార్యధర్శి సాహూ అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

'భరత్ అను నేను' విడుదల అడ్డుకుంటాం

ఏపీ ప్రత్యేకహొదా సాధనసమితి జేఏసీ కన్వీనర్ శ్రీరాం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ప్రత్యేక హొదా సాధనకోసం సినీ ప్రముఖులంతా పోరాటంలో పాల్గొనాలని, లేనిచో త్వరలో విడుదలకు సిద్ధమైన మహేష్‌బాబు సినిమా భరత్ అనునేను సినిమా విడుదలను అడ్డుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహొదా సాధనసమితి జేఏసీ కన్వీనర్ తురగా శ్రీరాం తెలిపారు. శుక్రవారం వీజేఎఫ్‌లో జేఏసీ ఆద్వర్యంలో మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకహొదా కోసం రాష్ట్రం రగిలిపోతుంటే సినీ ప్రముఖులంతా ఏపీ ప్రజల డబ్బుతో బెంజ్‌కార్లలో తిరుగుతూ, అద్దాలమేడల్లో వుంటూ, విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఏపీ కి అన్యాయం జరుగుతుంటే సినీ ప్రముఖులంతా బంజారహిల్స్‌లో దాగున్నారని ఎద్దేవాచేశారు. ప్రక్కరాష్ట్రం తమిళనాడులో జల్లికట్టు, కావేరీనదీజలాల విషయంలో తమిళ హీరోలంతా రోడ్డెక్కి పోరాటంలో పాల్గొన్నారని, తెలుగు హీరోలు కూడా పోరాటంలో పాల్గొనాలని ఆహ్వన పత్రికలు పంపుతున్నామన్నారు. ఈనెల 15వతేదీ వరకూ వేచిచూసి అప్పటికీ హీరోలు స్పందించకపోతే మాఅసోసియేషన్, ఫిల్మ్‌చాంబర్‌కు వెళ్ళి ప్రత్యేకంగా ఆహ్వనిస్తామన్నారు. సినీ హీరోలు అప్పటికీ పోరాటంలో పాల్గొనకపోతే రాబోవు పెద్దహీరోల చిత్రాల విడుదలను అడ్డుకుంటామన్నారు. వీరంతా సినిమాల్లో హీరోలు, బయట మాత్రం విలన్లలా ప్రవర్తిస్తున్నారన్నారు. జేఏసీ నేత జేటీ రామారావు మాట్లాడుతూ ఆడియో ఫంక్షన్లు, సీడీ ఆవిష్కరణలు కైతే ఆంధ్రాను వాడుకోవచ్చిని అన్యాయం జరుగుతుంటే మాత్రము కనీసం సినీప్రముఖులు స్పందించకపో వడం దారుణ మన్నారు. తెలంగాణాలో వున్న హీరోలంతా ఆంధ్రావారేనని గుర్తుచేసుకోవాల న్నారు. హీరోలు సంపాదిస్తున్న డబ్బంతా ఆంధ్రా వారిదేనని తెలుసుకోవాలన్నారు. ట్యాక్సుల విషయంలో నరేంద్రమోడీని చూసి భయపడు తున్నట్లు వున్నారని ఎద్దేవ చేశారు. ఈకార్యక్రమంలో ఏయూ విద్యార్ధి జేఏసీ మహేష్, రామచంద్రమూర్తి, నర్సింహామూర్తి, కోటీశ్వ ్రరావు, కృష్ణమురళీ తదితరులు పాల్గొన్నారు.





సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

తాలిబన్‌తో చర్చలు

తాలిబన్‌తో సాగే శాంతి ప్రక్రియలో, ఆ తర్వాత అభివృద్ధిలో ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వానికి బాసటగా ఉంటామని భారత విదేశాంగ కార్యదర్శి విజయ్ గోఖలే హామీ ఇచ్చారు. కాబూల్ శాంతి ప్రక్రియ మొదటి విడుత చర్చలు ఏడాది కిందట జరిగాయి. తాజా కాబూల్ చర్చలకు 23 దేశాలు హాజరయ్యాయి. ఐక్యరాజ్యసమితి, యూరోపియన్ యూనియన్, నాటో ప్రతినిధులు కూడా హాజరయ్యారు. గతంతో పోలిస్తే అంతర్జాతీయ సమాజంలో తాలిబన్‌ను రాజ్యాంగ పరిధిలోకి తేవాలనే దృక్పథం బలపడుతున్నది. కానీ తాలిబన్ వంటి కరడుగట్టిన సంస్థతో వ్యవహరించడానికి చాలా సహనం అవసరం. దశాబ్దన్నరకు పైగా భీకర యుద్ధం సాగుతున్న ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నాలు జోరందుకోవడం తాజా పరిణామం. కాబూల్ ప్రాసెస్ పేరిట సాగుతున్న రెండవ విడుత చర్చల సందర్భంగా తాలిబన్‌తో చర్చలకు సిద్ధమని ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ ప్రకటించారు. చర్చలకు షరతులేవీ విధించ దలుచుకోలేదని ఘనీ అన్నారు. తాలిబన్లతో చర్చలు జరుపాలన్న ప్రతిపాదనకు భారత్ కూడా మద్దతివ్వడం విశేషం. శాంతి ప్రతిపాదన ప్రకారం- తాలిబన్ ఆయుధ సన్యాసం చేయవలసి ఉంటుంది. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని గుర్తిస్తామని ప్రకటించాల్సి ఉంటుంది. దేశ రాజ్యాంగాన్ని కూడా ఆమోదించాలె. ఇందుకు ప్రతిగా ప్రభుత్వం తాలిబన్‌ను రాజకీయపక్షంగా గుర్తిస్తుంది. తాలిబన్ నాయకులపై ఉగ్రవాద ముద్ర తొలిగిపోతుంది. ఎన్నిల్లో పోటీ చేయవచ్చు. ఇరుపక్షాలు చర్చలకు అంగీకరిస్తే కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో, శాంతి ప్రక్రియ విధానాలు ఖరారు చేసుకోవడం కష్టమేమీ కాదు. కానీ తాలిబన్‌ను చర్చలకు దింపడం అంత సులభం కాదు. తాజా ప్రతిపాదనకు కూడా తాలిబన్ల నుంచి అనుకూల సంకేతం రాలేదు. అట్లా అని చర్చలకు సిద్ధంగా లేరని కూడా భావించలేం. తాలిబన్లు ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని అమెరికా మద్దతుతో కొనసాగుతున్న కీలుబొమ్మల ముఠాగానే భావిస్తున్నారు. తాము ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని గుర్తించడం లేదనీ, అమెరికాతోనే చర్చలు జరుపుతామని తాలిబన్ ప్రకటించింది. ఖతర్‌లో ఉన్న తమ కార్యాలయం ద్వారా అమెరికాతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తున్నది. తమ దేశాన్ని అమెరికా సేనలు ఆక్రమించడమే సమస్య కనుక, ఆ దేశంతో చర్చలు జరిపితేనే ఫలితం ఉంటుందని తాలిబన్ స్పష్టం చేసింది. దీన్నిబట్టి శాంతి ప్రక్రియ అంత సులభంగా ముందుకుపోదని అర్థమవుతున్నది. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్థాన్‌లో ఏదోవిధంగా శాంతిని పునరుద్ధరించాలనే అభిప్రాయం బలపడుతున్నది. అమెరికా అభ్యంతరం చెప్పే పరిస్థితి కూడా లేదు. ఇందుకు క్షేత్రస్థాయి పరిస్థితులే కారణం. అమెరికా తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించినప్పటికీ, ఇప్పటి కీ తన బలగాలను కొనసాగిస్తున్నది. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ దళాలు ఏ మాత్రం బలంగా లేవు. అమెరికా వైమానిక దాడులు చేస్తుందనే భయం లేకపోతే, తాలిబన్ కాబూల్‌ను ఆక్రమించుకోవడానికి పొంచి ఉన్నది. ప్రభుత్వ అధీనంలో మూడోవంతు భూభాగం కూడా లేదని ఇటీవల బీబీసీ అధ్యయనంలో వెల్లడైం ది. గతేడాదితో పోలిస్తే తాలిబన్ ఇంకా బలపడ్డది. క్రమంగా నగర ప్రాంతాలను వశం చేసుకుంటున్నది. 2015లో కాందహార్‌లో జరిపిన దాడుల్లో అనేకమంది సైనికులు మరణించారు. గత జనవరిలో తాలిబన్ కాబూల్‌లో జరిపిన దాడిలో వంద మందికిపైగా మరణించారు. గతేడాదిలోనే ఈ ఘర్షణల్లో మూడున్నర వేల మంది మరణించగా, దాదాపు ఏడువేల మంది గాయపడ్డారు. అమెరికా అనుకూల దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఐసిస్ ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్నాయనే ఆరోపణ ఉన్నది. ఈ ఐసిస్ తాలిబన్‌కు పోటీగా ఎదుగుతుందనే అభిప్రాయం ఉండేది. కానీ తాలిబన్ బలం ముందు ఐసిస్ ప్రాబల్యం ఏ మా త్రం లేదు. అమెరికా బలగాలు తాలిబన్‌ను సైనికంగా ఓడించే పరిస్థితి లేదు కనుక, ఈ యుద్ధం ఇప్పట్లో ముగింపునకు రాదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ఆఫ్ఘనిస్థాన్ నుంచి సైనిక దళాలను ఉపసంహరించుకుంటానని అన్నారు. కానీ ఆయన అధికారం చేపట్టిన తరువా త మాట నిలబెట్టుకోలేదు, ఆఫ్ఘనిస్థాన్ పరిస్థితిలో ఆశాజనక మార్పు లేదు. తాలిబన్ దేశవ్యాప్తంగా బలపడే కొద్దీ ఈ సంస్థ నాయకుల వైఖరిలో మార్పు కనిపిస్తున్నది. ఇటీవల టర్క్‌మెనిస్థాన్, పాకిస్థాన్, భారత్ సహజవాయువు పైప్‌లైన్‌కు తమ ప్రాంతంలో భద్ర త కల్పిస్తామని తాలిబన్ తెలిపింది. ఆఫ్ఘన్ ప్రజలకు లబ్ధి చేకూరే మౌలిక వసతులకు తమ మద్ద తు ఉంటుందని ప్రకటించింది. దీంతో పలు దేశాలు తమ వ్యాపార సంస్థలను దింపవచ్చునని భావిస్తున్నాయి. ఇప్పటికే మౌలిక వసతుల రంగంలో భారీ పెట్టుబడులు పెట్టిన భారత్ విదేశీ బలగాలను ఉపసంహరించుకున్న తర్వాత, మరింత భారీగా విస్తరణ కార్యక్రమం చేపట్టాలనుకుంటున్నది.

భారత్-ఇరాన్ బంధం

"ఇరాన్‌కు భారత్ అండగా నిలవాల్సిన అవసరముంది. అమెరికాతో వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటి నుంచి మోడీ ప్రభుత్వం అగ్రరాజ్యం అడుగులకు మడుగులొత్తుతున్నది. దీనిలో భాగంగానే ఇజ్రాయిల్‌తో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకున్నది. రోహానీ, మోడీ భేటీ అయిన రోజే అమెరికా జాతీయ భద్రతా సలహాదారు హెచ్ ఆర్ మెక్ మాస్టర్ ఒక ప్రకటన చేస్తూ ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టే దేశాలు ఉగ్రవాదానికి, మధ్యప్రాచ్యంలో హత్యాకాండకు పరోక్షంగా సహకరించినట్టే అవుతుందని బెదిరించాడు. ఇటువంటి బెదిరింపులకు లొంగరాదు. భారత్ ఇరాన్ సంబంధాలు, వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాలకూ ప్రయోజనకరమైనవి, ఇందులో ఇతర దేశాల జోక్యాన్ని తిప్పికొట్టాలి."




ఇరాన్ అధ్యక్షుడు హసన్ రోహాని భారత్‌లో జరిపిన మూడు రోజుల పర్యటన చిరకాల మిత్రులైన ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక, ఆర్థిక, వాణిజ్య సహకార సంబంధాల పటిష్టతకు కొత్త ఊపిరులూదింది. ఉన్నత స్థాయి చర్చల అనంతరం ఇరు దేశాల అధినేతలు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటన చూసినా, వివిధ అంశాలపై కుదుర్చుకున్న డజనుకుపైగా ఒప్పందాలు, ఎంఓయూలను చూసినా ఇదే విషయం స్పష్టమవుతుంది. మధ్య ఆసియా, తూర్పు యూరపు, అఫ్ఘనిస్థాన్‌తో ఈ ఉపఖండ మార్కెట్‌ను కలిపే కీలకమైన చబహార్ – జెహెదాన్ రైలుమార్గం ఏర్పాటు, భారతీయ కంపెనీకి చబహార్ షాహిద్ బెహెస్తి రేవు నిర్వహణ కాంట్రాక్టు అప్పగింత, ద్వంద్వ పన్నుల రద్దు, ఇరాన్ నుంచి చేసుకునే చమురు దిగుమతులకు రూపాయల్లో చెల్లించే సదుపాయం కల్పించడం వంటివి వీటిలో అతి ముఖ్యమైనవి. చమురు దిగుమతులకు రూపాయల్లో చెల్లించే సౌకర్యం ఇంతవరకు నేపాల్, బంగ్లాదేశ్‌లకు మాత్రమే ఇరాన్ కల్పించింది. దీనిని ఇప్పుడు భారత్‌కు కూడా వర్తింపజేయాలని నిర్ణయించడం మంచి విషయం. ఇరాన్ నుంచి ఏటా కోటి టన్నులకు పైగా ముడి చమురు దిగుమతి చేసుకుంటున్న మన దేశానికి రూపాయల్లో చెల్లించే సదుపాయం కల్పించడం వల్ల ఇంధన భద్రతతోబాటు, విదేశీ మారకద్రవ్యం పెద్దమొత్తంలో ఆదా అవుతుంది. 2008లో అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు ఇరాన్‌తో గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టునుంచి భారత్ వైదొలగాలని అగ్రరాజ్యం షరతు విధించింది. ఆ షరతుకు తలొగ్గిన అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టును అటకెక్కించగా, ప్రస్తుత నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు మరింత మోకరిల్లి ప్రాజెక్టును పూర్తిగా చంపేసింది. దానికి బదులు టర్క్‌మానిస్థాన్ – అఫ్ఘనిస్థాన్ – పాకిస్థాన్ – భారత్ పైపులైను ప్రాజెక్టును ముందుకు తెచ్చింది. దాంతో ఇరాన్–పాకిస్థాన్‌ల మధ్య గ్యాస్ పైపులైను నిర్మాణం పూర్తయి పాక్‌కు ఇరాన్ గ్యాస్ సరఫరా చేస్తోంది. అయితే ఇప్పుడు పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్‌ల ద్వారా గ్యాస్ పైపులైన్ల వల్ల భద్రతాపరమైన సమస్యలున్నాయని భారత ప్రభుత్వం చెబుతోంది. అందువల్ల ఇరాన్ నుండి సముద్రంలో పైపులైను వేసి నేరుగా భారత్‌కు గ్యాస్ తెచ్చుకోవాలని ప్రయత్నిస్తోంది.

ఇరాన్ – అఫ్ఘన్ సరిహద్దుల మీదుగా సాగే చబహార్ – జెహదాన్ రైలు మార్గం నిర్మాణానికి రెండు దేశాలు అంగీకరించాయి. ఇది పూర్తయితే ఈ ఉపఖండానికి అఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియా, తూర్పు యూరపు దేశాలకు వాణిజ్య వారధిగా భారత్ నిలుస్తుంది. దీనివల్ల భారత్ – ఇరాన్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న 1300 కోట్ల డాలర్ల వాణిజ్యం రెట్టింపయ్యే అవకాశముంది. వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు, ఆరోగ్యం, మందులు, వ్యవసాయం తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని ఇరుదేశాలు సంకల్పించడం ఆహ్వానించదగిన పరిణామం. నూట ఇరవై కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్‌కు ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు రోహానీ మద్దతు పలికారు. ఇలా అన్ని రంగాల్లోను ఆయన భారత్‌కు స్నేహ హస్తం అందించారు.

మధ్య ఆసియాలో చమురు నిల్వలపై పట్టు కోసం అమెరికా సాగిస్తున్న కుట్రలను ఇరాన్ ఒక వైపు దీటుగా ఎదుర్కొంటూ మరో వైపు ఈ ప్రాంతంలోని భారత్ వంటి దేశాలకు స్నేహ హస్తం చాచడం ఇరాన్ దౌత్య పరిణతిని తెలియజేస్తున్నది. సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని కూలదోయాలని చూసిన అగ్ర రాజ్య కుట్రలను రష్యా, టర్కీతో కలిసి సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఆ పరాభవాన్ని జీర్ణించుకోలేని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై ఒంటికాలితో లేస్తున్నాడు. 2015లో కుదుర్చుకున్న ఇరాన్ అణు ఒప్పందాన్ని రద్దు చేస్తానని హుంకరించాడు. అది సాధ్యం కాకపోవడంతో, ఆ ఒప్పందాన్ని తిరగదోడాలంటూ నానా యాగీ చేస్తున్నాడు. ఒప్పందంలో భాగస్వా ములుగా ఇతర సభ్య దేశాలపై ఒత్తిడి తెచ్చాడు. ఒప్పందాన్ని తిరగదోడే ప్రశ్నే లేదని చైనా, రష్యా కరాఖండీగా తేల్చి చెప్పాయి. యూరోపియన్ యూని యన్ దేశాలు కూడా ట్రంప్‌ను వెనకేసుకురావడానికి నిరాకరించాయి. ఈ పరిస్థితుల్లో ఇరాన్‌కు భారత్ అండగా నిలవాల్సిన అవసరముంది. అమెరికాతో వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటి నుంచి మోడీ ప్రభుత్వం అగ్రరాజ్యం అడుగులకు మడుగులొత్తుతున్నది. దీనిలో భాగంగానే ఇజ్రాయిల్‌తో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకు న్నది. రోహానీ, మోడీ భేటీ అయిన రోజే అమెరికా జాతీయ భద్రతా సలహాదారు హెచ్ ఆర్ మెక్ మాస్టర్ ఒక ప్రకటన చేస్తూ ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టే దేశాలు ఉగ్రవాదానికి, మధ్యప్రాచ్యంలో హత్యాకాం డకు పరోక్షంగా సహకరించినట్టే అవుతుందని బెదిరించాడు. ఇటువంటి బెదిరింపులకు లొంగరాదు. భారత్ ఇరాన్ సంబంధాలు, వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాలకూ ప్రయోజనకరమైనవి, ఇందులో ఇతర దేశాల జోక్యాన్ని తిప్పికొట్టాలి.

కోరికలకు లొంగకూడదు..

బుద్ధుడు సందేశాలు



ఎవరినైనా చూస్తే చూడనట్లే ఉండాలి గాని ఆమెతో మాట్లాడకూడదు. ఒక వేళ మాట్లాడటం తప్పనిసరి అయితే, నిర్మల హృదయంతో సంభాషించాలి. నేను ఒక శ్రమణుడిని. ఈ పాపిష్టి ప్రపంచంలో జీవిస్తున్నాను. బురదలో పుట్టి పెరిగినా తామరాకుకు నీరు బురదా అంటనట్లే నేనూ జీవించాలి. అని మనస్సులో భావన చేయండి. మీకు ఎదురైన స్త్రీ ముసలిదైతే తల్లిలా, చిన్నదైతే సోదరిలా, మరీ చిన్నపిల్ల అయితే, కూతురిలా చూడండి. శ్రమణుడు ఎవరైనా ఒక స్త్రీని అలా కాకుండా స్త్రీగా చూస్తే అదే భావంతో స్పర్శిస్తే, అతడు తన దీక్షను భగ్నం చేసినట్లే. అతడిక తథాగతుని శిష్యుడు కాదు.

"పురుషులలో కామం, మోహం, అధికంగా ఉంటాయి. దానికి లొంగిపోకుండా జాగ్రత్త పడాలి. వివేకంతో, సాధనతో కామాన్ని జయించాలి. సత్ సంకల్పంతో, దృఢ నిశ్చయంతో, ఇంద్రియాలు సృష్టించే కోరికలను ప్రతిఘటించాలి. స్త్రీ సౌందర్యం చూసి మనస్సు చెదురుతుంది. కామం జనించి, మనిషి మతిని భ్రమింపజేస్తుంది. ఆలోచన దారి తప్పుతుంది. స్త్రీ రూపాన్ని కాముకుని దృష్టితో చూసేకన్నా, ఆమెను పొందాలనే ఆలోచనలను రానిచ్చేకన్నా అలా చూసిన కళ్లను ఎర్రగా కాలిన ఇనుప చువ్వలతో పొడవడం మంచిది. ఒక స్త్రీతో కలిసి ఉండి, నీలో కామోద్రేకాన్ని కలిగించుకొనేకన్నా పులి నోట్లోనో, వధ్యశిలపైనో తల పెట్టడం మంచిది. సాధారణ స్త్రీ నిలబడినా, కూర్చున్నా, పడుకొన్నా, నడిచినా తన రూపలావణ్యాలను చూపి, నలుగురి దృష్టిని ఆకర్షించాలని ఆత్రుత చెందుతుంది. అందరూ తన అందం చూసి మురిపోవాలనుకుంటుంది. ఆ విధంగా మగవారి మతి పోగొట్టి వారి హృదయాలు దోచుకోవాలని చూస్తుంది. అటువంటి పరిస్థితిలో మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి? స్త్రీల కన్నీరును, చిరునవ్వులను శత్రువుల్లాగా భావించండి. వారి వంపు సొంపులను, విరబోసుకొన్న జుట్టును, నాజూకైనా చేతులను మగవానిని వలలో వేసుకొనడానికి తయారైన పనిముట్లని భావన చేయండి. మీ హృదయాలను అదుపులో పెట్టుకోండి. వాటిని స్వేచ్ఛగా సంచరించనీయక మిమ్మల్ని మీరు కాపాడుకోండి."

విశాఖ: శ్రావస్తిలో విశాఖ అని సంపన్నురాలైన ఒక స్త్రీ ఉండేది.

దిన ఫలాలు

శనివారం -3-3-2018

మేషం: చేపట్టిన పనులు అనుకున్న సమయానికి పూర్తిచేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. బంధువుల నుంచి సహాయ సహకారాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం

వృషభం: మిత్రులతో అకారణంగా ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. దూరప్రాంతాల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

మిథునం: ముఖ్యమైన పనిలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు.

కర్కాటకం: ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. ముఖ్యవ్యవహారాలలో విజయం సాధిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

సింహం: బంధువులతో ఏర్పడిన విభేధాలు పరిష్కారం దిశగా సాగుతాయి. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. శ్రమ మీది ఫలితం వేరొకరిది అన్నట్లు ఉంటుంది.

కన్య: దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం కుటుంబంలో సంతోషాన్ని నింపుతుంది. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. చిన్ననాటి మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు.

తుల: ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. అధిక శ్రమ మినహా ఫలితం ఉండదు. భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

వృశ్చికం: కొత్త ఉద్యోగాలలో చేరతారు. ఆర్థికలావాదేవీలు లాభిస్తాయి. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.


ధనస్సు: ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. సంఘంలో ఆదరణ లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. పాతమిత్రులతో కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

మకరం: చేపట్టిన పనులలో జాప్యం ఎదురైనా చివరికి పూర్తి చేస్తారు. శ్రమకు తగిన ఫలితం కష్టమే. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ఉద్యోగ ప్రయత్నాలలో ఆటంకాలు.

కుంభం: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చాలా అవసరం. ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

మీనం: దూరప్రాంతాల నుంచి ముఖ్యమైన సమాచారం అందుతుంది. మిత్రులతో విందువినోదాలలో పాల్గొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

ఆరోగ్యం



గోరు వెచ్చని నీటితో..

నీరు మన శరీరానికి ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. నీటిని రోజూ తగినంత మోతాదులో తాగడం వల్ల మనకు అనేక రకాల ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అయితే నీటిని సాధారణ రూపంలో కాక వేడిగా ఉన్నప్పుడు తాగితే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి. అదే ఆ వేడి నీటిని పరగడుపున తాగితే దాంతో మనకు కలిగే అనేక అనారోగ్యాలను దూరం చేసుకోవచ్చు. రోజూ పరగడుపునే గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల మనకు అనేక లాభాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. పరగడుపున వేడి నీటిని తాగితే శరీరంలో రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. శరీరంలో ఉన్న మలినాలు, చెడు పదార్థాలు, వ్యర్థాలు బయటికి వెళ్లిపోతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. మలబద్ధకం దూరమవుతుంది. పైల్స్ ఉన్నవారికి వేడి నీరు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఉదయాన్నే రెండు గ్లాసుల వేడి నీటిని తాగితే త్వరగా బరువు తగ్గుతారు. కొవ్వు వేగంగా కరిగిపోతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. జ్వరం వంటి అనారోగ్యాలు రావు. ఇతర అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉంటాయి. ప్రధానంగా కిడ్నీలకు చాలా మంచిది. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేయడానికి అరగంట ముందు ఒక గ్లాస్ వేడి నీటిని తాగితే కడుపు నొప్పి తగ్గుతుంది. శరీర మెటబాలిజం వేగవంతమవుతుంది. ఇది క్యాలరీలను ఖర్చు చేసేందుకు ఉపయోగపడుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి శ్వాస కోశ సమస్యలు దూరమవుతాయి. శ్వాస ప్రక్రియ మెరుగు పడుతుంది.

చరిత్రలో మార్చి 3



1847 : టెలిఫోనును కనుక్కున్న అలెగ్జాండర్ గ్రాహంబెల్ జననం (మ.1922).

1895 : నార్వే ఆర్థికవేత్త రాగ్నర్ ఫ్రిష్ జననం.

1937 : ప్రముఖ తెలుగు రచయిత సత్యం శంకరమంచి జననం (మ.1987).

1967 : నక్సల్బరీ ఉద్యమం మొదలైంది.

1967 : ప్రముఖ భారతీయ గాయకుడు, స్వరకర్త శంకర్ మహదేవన్ జననం.

1982 : అమెరికా నటీమణి మరియు పూర్వపు మోడల్ జెస్సికా బీల్ జననం.

1991 : కళాభారతి వ్యవస్థాపక దినోత్సవము (విశాఖపట్నం).

2002 : ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన పార్లమెంట్ సభ్యుడు మరియు తొలి దళిత లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సి. బాలయోగి మరణం (జ.1945).

గ్రహంబెల్ 1847 మార్చి 3న స్కాట్‌లాండ్ లోని ఎడిన్‌బర్గ్లో జన్మించడం జరిగింది. ఆయన బాల్య జీవితమంతా బ్రిటీష్ పౌరుడిగానే గడిచింది. ఆయనకు ఇద్దరు సోదరులు మెల్విలే జేమ్స్ బెల్, ఎడ్వర్డ్ చార్లెస్ బెల్. వీరిరువురూ క్షయ వ్యాధితో మరణించారు. ఆయన తండ్రి ప్రొఫెసర్ అలెగ్జాండర్ మెల్విలే బెల్. తల్లి పేరు ఎలీజా గ్రేస్. గ్రాహంబెల్ తాత, తండ్రి వక్తృత్వం, సంభాషణల విషయాలపై పరిశోధన చేస్తుండేవారు. ప్రాథమిక విద్యను తండ్రి వద్దే అభ్యసించిన గ్రాహంబెల్ ఎడింబరోలోని రాయల్ హైస్కూల్లో చదువుకుని, పదహారేళ్లకల్లా అక్కడే వక్తృత్వం, సంగీతాలను నేర్పించే పనిలో చేరాడు. తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు. ఆపై ఎడింబరో విశ్వవిద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్టగలిగాడు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.

శ్రీవేంకటేశ్వర వైభవము

సకల చరాచర నియన్తయై (తిరుమల0 శ్రీ శేషభూధరమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శ్రవణనక్షత్రము అవతార నక్షత్రముగాన ప్రతి శ్రవణ నక్షత్రమందును ఉత్సవము జరుగును.

ఈ శ్రవణ నక్షత్ర దినమున ఉదయం శ్రీవారికి తోమాల ఆయిన పిమ్మట శ్రీమలయప్ప స్వామివార్లకు పట్టమహిషీలగు ఉభయ నాంచార్లవారికి తిరుమంజనము జరుగును.

మాధ్యాహ్నికారాధనముపూర్తి అయిన పిమ్మట శ్రీమలయప్ప స్వామివారు పట్టమహిషులతో, భక్తజన ప్రార్థనా పరిపూర్తికై కల్యాణమండపము (అనగా రంగమండపము) నకు వేంచేయుదురు. అచ్చట భక్తజన కామితములను పూర్తి యొనరించిన పిదప తమ అవతార నక్షత్రోత్సవమునకై పట్టమహిషులతో బంగారు తిరుచ్చియందు వేంచేయుదురు. విశేష రత్నాభరణములతోను విశేషములగు పట్టువస్త్రములతోను పుష్పమాలికలతోను అలంకారము జరుగును. తరువాత కర్పూరహారతి జరిగి, శ్రీ జియ్యంగారు వారికి, సర్కారు వారికి శఠారి అయి విమాన ప్రదక్షిణము సకల పరివారముతో విమాన ప్రదక్షిణముగా చతుర్వీథుల ఉత్సవమునకు సర్వపాప సంచయ నివర్తక మగు దర్శనము భక్త బృందమున కందచేయుచు బయలుదేరెదరు. వేద ధ్వానము లొకవంక దివ్యప్రబంధరావము లొకవంక గోవింద ధ్యానము లొకవంక కర్ణములదూరి పాపపుంజముల పారద్రోలుచుండ శ్రీవారు పట్టమహిషీ సమేతముగా దర్శనమిచ్చి నేత్ర సాఫల్యమును చేయుచుండ యాత్రికుల అదృష్టమేమని చెప్పవచ్చును. అది వాచామగోచరము. ఇట్లా చతుర్వీథులు ఉత్సవము జరిగి హారతి అయి జియ్యంగారు వారికి సర్కారువార్ల బహుమానం జరిగి ఆస్థాన బహుమాన పూర్వకముగా గోష్టికి వినియోగము జరుగును. శ్రీవారు సన్నిధిలోకి వేంచేయుదురు.

శ్రీరామనవమి ఆస్థానోత్సవము

అపార కారుణ్య వారాశియై శ్రీ శేషగిరియందులోక రక్షణార్థమై అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధానమున ప్రతి సంవత్సరము చైత్రశుద్ధ నవమీ శుభదినమున శ్రీరామ స్వామివారికి ఆస్థానము జరుగును.

శ్రవణ నక్షత్రోత్సవము



శ్రీ మహావిష్ణువు త్రేతాయుగమునందు అయోధ్య పురవాసుల పూర్వజన్మ సహస్రార్జిత పుణ్యఫలమై కౌసల్యా దశరథుల తప: ఫలరాశియై సూర్యవంశమునందు చైత్ర శుద్ధ నవమీ శుభవాసరమున సూర్యాంగారక శని గురుశుక్రులు అయిదు గ్రహములు ఉచ్చస్థులై యుండగా పునర్వసు నక్షత్రయుత కర్కాటక లగ్నమునందు శ్రీరాముడుగా అవతరించెను. అందుచే చైత్ర శుద్ధ నవమీ దినము పవిత్రాతి పవిత్రమైంది. ఆ దినమున సాయంకాలము శ్రీరామ స్వామివారికి చతుర్వీథులలో సర్వపరివారములతో మంగళ వాద్యములతో హనుమ ద్వాహనోత్సవము జరుగును. వెంటనే శ్రీస్వామివారి సువర్ణద్వారము ముందు సర్వభూపాల వాహనములో శ్రీరామచక్రవర్తి స్వామివారు శ్రీ సీతామహాదేవి శ్రీ లక్ష్మణస్వామివారు ఆస్థానమునకై వేంచేయుదురు. శ్రీ ఆంజనేయ స్వామివారు మరియొక పీఠము మీద దక్షిణాభిముఖముగా వేంచేయుదురు. శ్రీ ఆంజనేయ స్వామివారు మరియొక పీఠము మీద దక్షిణాభిముఖముగా వేంచేయుదురు. ఆస్థానమండపము శ్రీస్వామివార్లతోనూ కైంకర్య పరులతోను అధికారులతోను భక్తజనముతోను పరివారముతోను నిండియుండ చూచువారలకు ఆనందపులకాంకురములుత్కటమై శరీర విస్మృతి కలిగి అయోధ్యయందలి శ్రీరామచక్రవర్తి ఆస్థానమును ధ్యానించుచుందురు. అంతట శ్రీరామస్వామివారికి ఆరాధనము జరుగును. ప్రసాదము నివేదింపబడును. అక్షతారోపణము జరుగును. పిమ్మట శ్రీరామస్వామివారి పాదారవిందముల యందుంచిన శ్రీరామాయణమును ఆరాధకులు మీరాశీదార్లగు పౌరాణికుల కిచ్చెదరు. వారు సంప్రదాయానుసారముగ శ్రీరామజనన భాగమును అతిమనోహరముగా అతిశ్రావ్యముగా పురాణ కాలక్షేపము చేయుదురు. పిమ్మట వారికి బహుమానము జరుగును. వెంటనే శ్రీస్వామివారికి హారతులు జరిగి పిమ్మట శ్రీజియ్యంగారువారికి సర్కారు వారికి మర్యాదలు జరిగి, ఆస్థాన మర్యాదల ప్రకారం గోష్టికి చందన తాంబూల ప్రసాద వినియోగము జరుగును. తరువాత శ్రీరామ స్వామివారు శ్రీసీతామహాదేవి శ్రీలక్ష్మణ స్వామివారు శ్రీ ఆజంనేయనస్వామివారు కొలువుచాలించి శ్రీవారి సన్నిధికి వేంచేయుదురు.

భక్తజన సంరక్షణార్థమై సప్తాచలమునందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారికి సన్నిధానము ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ దశమీ శుభవాసరమున శ్రీ రామచక్రవర్తి స్వామివారికి పట్టాభిషేక మహోత్సవ నిమిత్తమగు ఆస్థానము జరుగును.

ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లు



అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: జీవీఎంసీ విలీన గ్రామాలైన వాటిలో కొప్పాక గ్రామంలో స్థానికులకు ఇళ్లల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలు లేక గ్రామంలో మూడుచోట్ల సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసినప్పటికీ అన్ని సిద్ధమైనప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వం ఐఎస్ఎల్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఇంటింటికి అధికారులు వెళ్లి ప్రచారం చేస్తున్నప్పటికీ ఇలాంటి వాటిపై నిర్లక్ష్యం వ్యవహరించడం ఎంతవరకు సబబువని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ప్రత్యేక హోదా సాధించేవరకు ఉద్యమం

వామపక్షాల నాయకులు డిమాండ్


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు మళ్ల సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని బీజేపీ, టీడీపీ ప్రభుత్వాల మెడలను వంచి ఉద్యమాల ద్వారా ప్రత్యేక హోదాను సాధించుకునే వరకు పోరాటాన్ని ఆపేది లేదని సీపీఎం నాయకులు మళ్ల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ప్రత్యేక హోదాను కోరుతూ ఏర్పాటైన దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా, రైల్వేజోన్ ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అని విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఇస్తామని, విశాఖ రైల్వేజోన్ ఇస్తామని పొందుపరిచిన విషయాలను ఆయన గుర్తు చేశారు. విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దేశ ప్రధాని మోదీ నోట్ల రద్దు చేసి సామాన్య ప్రజానీకానికి పలు ఇబ్బందులకు గురి చేశారన్నారు. బ్యాంకులను లూటీ చేసింది మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు చెందిన పారిశ్రామికవేత్తలేనని ఆయన అన్నారు. జీఎస్టీ వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పిన మోదీ ఇప్పుడు పేద, మధ్యతరగతి ప్రజల నెత్తి మీద పన్నుల పోటును వేశారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని పక్షంలో బీజేపీ నాయకులను రోడ్ల మీద తిరగనిచ్చేది లేదని మళ్ల సత్యనారాయణ అన్నారు. సీపీఐ నాయకులు వైఎన్ భద్రం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడంలో, విభజన చట్టం అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసగించారన్నారు. ఇప్పటికీ నాలుగు బడ్జెట్ పూర్తయినప్పటికీ ఏపీకి ఒరిగిందేమి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేది బీజేపీ అని తెచ్చేది టీడీపీ అని ప్రజలను మోసగించారన్నారు. ఇప్పటికే వామపక్షపార్టీల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోరుతూ పలు ఉద్యమాలను చేపట్టడం జరిగిందని రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, బుద్ధ శ్రీను, మాజీ కౌన్సిలర్ తాకాశి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు కోన లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు వైఎన్ భద్రం

థియేటర్ల బంద్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: థియేటర్ల యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు బంద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో సినిమా థియేటర్లు శుక్రవారం మూతపడ్డాయి. గతంలో సినిమాలను మనందరికీ తెలిసిన రీల్ ఫార్మట్‌లో ప్రొజెక్టర్లు ద్వారా ప్రదర్శించేవారు. సుమారు 12 ఏళ్ల క్రితం డిజిటల్ సినిమా రంగ ప్రవేశం చేసింది. ల్యాబ్ నుంచి ప్రింట్ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా హార్డ్ డిస్క్‌ను తీసుకొచ్చి డిజిటల్ ప్రొజెక్టర్‌లో సినిమా వేసుకొని పరిజ్ఞానం వచ్చింది. ఈ టెక్నాలజీ తీసుకువచ్చిన వారిని డిజిటల్ ప్రొవైడర్స్‌గా వ్యవహరిస్తున్నారు. థియేటర్లల్లో అమర్చిన వారి డిజిటల్ ప్రొజెక్టర్లు అద్దెను క్రమంగా పెంచుకుంటూ వెళ్లిపోయారు. ఈ ఫీజు థియేటర్ల యజమానులకు భారంగా మారింది. ఇది కాకుండా సినిమా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నుంచి ఈ సంస్థలు వర్చువల్ ప్రింటింగ్ ఫీజు వసూలు చేస్తున్నారు. వారానికి మొదటిలో ఆరువేల రూపాయలు ఉన్న ఈ ఫీజును 25వేల రూపాయలకు పెంచేశారు. దీంతో రాష్ట్రంలో గల థియేటర్ల యాజమానులు, డిస్ట్రిబ్యూటర్లు ఇచ్చిన పిలుపు మేరకు అనకాపల్లి పట్టణంలో శుక్రవారం థియేటర్లు అన్ని మూతపడ్డాయి.

గాజువాకలో.. సినీ రచయితల జెఏసి ఇచ్చిన పలుపుమేరకు నేటి నుండి సినీ థియేటర్లు స్వచ్ఛందంగా బంద్‌ను ప్రకటించాయి. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో సైతం సినిమా థియేటర్లు బంద్‌ను నిర్వహిస్తున్నాయి. ఇంగ్లీసు సినిమాలకు సర్వీస్ ప్రొవైడర్లు వర్చువల్ ప్రింట్ ఫీజులను వసూలు చేయడం లేదని, ప్రాంతీయ చిత్రాలకు మాత్రం విపిఎఫ్ తగ్గించడం లేదని బంధ్ పాటిస్తున్నట్లు తెలియ వచ్చింది. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు దిగొచ్చేవరకూ బంధ్ నిర్వహించడం జరుగుతుందని థియేటర్ల యాజమాన్యాలు తెలియ జేస్తున్నాయి. దక్షిణాది చిత్రాలను చిన్నచూపు చూడటమే కాకుండా ఫీజులు అత్యధికంగా వసూళ్ళు చేస్తున్నారని బంధ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెఏసి కూటమిలో ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ జేఏసిగా ఏర్పాడి బంధ్ నిర్వహిస్తున్నారు.


అనకాపల్లిలో మూతపడ్డ థియేటర్లు

అంబరాన్నంటిన హోలీ సంబరాలు



ఎస్‌పిడి, న్యూస్‌లీడర్: మారని సంప్రదాయం. అదే కోలాహలం. ఉత్సాహంగా సాగిన సామూహిక కోలాటం. పిల్లలు.. యువకులు.. మధ్యవయస్కులు.. వృద్ధులు.. కర్ర చేతపట్టి తరగని ఉత్సాహంతో ఆడుతూ పాడారు. గెంతులేస్తూ.. సంబరాల్లో భాగస్వామ్యులయ్యారు. సంప్రదాయానికి దన్నుగా నిలిచారు.. ముఖ్యముగా పలు ప్రాంతాల్లో సంప్రదాయక హోలీ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 'పలువురు యువతి యువకులు, కోలాటం ఆడారు. స్థానిక ఎస్‌పిడీ కూడలి, సుసర్ల కాలనీ, ఏపీఎస్ ఈబీకాలనీ, శాంతినగర్, కంచరపాలెం, జరిగిన వేడుక సుమారు మూడు గంటలపాటు కొనసాగింది. అన్ని వయస్సుల పురుషులు కోలాటంలో పాల్గొన్నారు.

మహిళలు, యువతులు సంప్రదాయక పాటలు పాడుతూ యువకులను ఉత్సాహ పరిచారు.

దూరప్రాంతాల్లో ఉన్న వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు యువకులు జీన్‌ప్యాంట్లతో కోలాటం ఆడగా, ఇంకా కొందరు యువకులు సంప్రదాయక లాల్చీ, ధోవతీ ధరించి పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయక నృత్యాలు చేస్తూ అలరించారు. పలు కూడలిలోనూ కోలాటం ఆడారు.

3 నుండి ఏపీఈపీడీసీఎల్ మీటర్ రీడర్ల సమ్మె



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమానపనికి సమానవేతనం, పీస్‌రేటు రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లింపు, థర్డ్‌పార్టీ సిస్టంను రద్దుచేసి డిపార్టుమెంట్ నేరుగా జీతాలు చెల్లింపు, ఉద్యోగ భద్రత, ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు 20లక్షల నష్టపరిహారం చెల్లింపుతోబాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వంటి న్యాయమైన డిమాండ్లపైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఫిబ్రవరి 20నుండి నిరవధిక సమ్మెలో ఉన్నారు. సమ్మె 11వ రోజులోకి ప్రవేశించినా ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు. సమ్మె డిమాండ్లలో మీటర్‌రీడర్ల డిమాండ్లు కూడా ఉన్నాయి. కావున ఏపిఇపిడిసిఎల్ పరిధిలోని 5జిల్లాల మీటర్‌రీడర్లు 3 నుండి ప్రారంభమయ్యే తమ మెషీన్లలోకి సర్వీసుల వివరాల లోడింగ్‌ను బహిష్కరించడం ద్వారా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని కాబట్టి సమస్యలు సానుకూలంగా పరిష్కారమయ్యే వరకూ, మీటర్‌రీడర్లు కూడా స్పాట్ బిల్లింగ్ వర్క్‌కు వెళ్ళకుండా సమ్మెలో ఉంటారని తెలియజేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 5వేలమంది మీటర్‌రీడర్లు చాలా తక్కువ పీస్‌రేటుకు పనిచేస్తున్నారు. చాలా చోట్ల యాజమాన్యం నిర్ణయించిన పీస్‌రేట్‌ను కూడా కాంట్రాక్టర్లు చెల్లించకుండా దోచుకుంటున్నారు. చాలాచోట్ల పిఎఫ్, ఇఎస్ఐలు అమలు అవటంలేదన్నారు. వారికి నెలకు సగటున 5వేలు కూడా రాకపోవటం వలన కుటుంబాలు నెట్టుకురాలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. బిల్లింగ్ లేని రోజుల్లో పెర్మనెంట్ సిబ్బందికి సహాయకులుగా పనిచేస్తున్నారు. కావున దుర్మార్గమైన పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేసి సమానపనికి సమానవేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును గమనంలో పెట్టుకుని పెర్మనెంట్ లైన్‌మేన్ యొక్క ప్రారంభపు జీతాన్ని వారి కనీసవేతనంగా నిర్ణయించాలన్నారు. 5 జిల్లాలకు చెందిన మీటర్‌రీడర్లు 3 నుండి తమ విధుల్ని బహిష్కరించడం ద్వారా నిరవధిక సమ్మెలో పాల్గొనాలని పత్రికా, ప్రసార మాధ్యమాల ద్వారా పిలుపునిస్తున్నామన్నారు. ప్రభుత్వం యొక్క మొండి వైఖరి కారణంగా అనివార్య పరిస్థితుల్లో మీటర్‌రీడర్లు సమ్మెలోకి వెళ్తున్నందున విద్యుత్ వినియోగదారులంతా సహృదయంతో అర్థం చేసుకుని సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యతను వెలికితీసేందుకే స్పోర్ట్స్‌మీట్

ప్రిన్సిపాల్ శేషగిరిరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలో గల భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో గత మూడు రోజులు నుంచి స్పోర్ట్స్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం ప్రిన్సిపాల్ శేషగిరిరావు స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభించారు. బుధవారం ఆరో తరగతి విద్యార్థులకు, గురువారం ఏడో తరగతి విద్యార్థులకు, శుక్రవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఈ స్పోర్ట్స్‌మీట్‌ను నిర్వహించామన్నారు. ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, క్యారమ్స్, చెస్, టెన్నికాయిట్, రన్నింగ్ మొదలగు పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఏడాదిలో ఒకసారి ఇటువంటి కార్యక్రమాలు చేపడతామని ప్రిన్సిపాల్ శేషగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో గరుడ వాహన సేవ


గరుడ వాహనాన్ని ప్రారంభిస్తున్న అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మీషాసింగ్, ఆర్డీవో సూర్యకళ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి శ్రీవారి గరుడవాహన సేవ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ గరుడవాహనాన్ని అసిస్టెంట్ కలెక్టర్ మీషాసింగ్, ఆర్డీవో ఎంవీ సూర్యకళలు ప్రారంభించారు. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల్లో గుండా రాత్రి పది గంటలకు వరకు సాగుతూనే ఉంది. దారి పొడవునా శ్రీవారిని భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని సభ్యులు ఆలపించిన అన్నమయ్య కీర్తనలతో భక్తి పారవశ్యం చోటు చేసుకుంది. అలాగే చిన్నారులు చేసిన కోలాటాలు, చిటికెల భజనలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. దారి పొడవున శ్రీవారి నామస్మరణతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో టీఎస్ఎస్ శర్మ, ఆలయ ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సూరే సతీష్‌కుమార్, బుడిద అప్పారావు, రీసు అప్పలాచారి, పీలా అచ్యుతరామారావు, కొణతాల గణేష్, కె. భారతి, ఆలయ అర్చకులు పి.గిరిబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలి: వామపక్షాల ధర్నా



ధర్నా చేస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్ విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం మీనవేషాలు లెక్కిస్తుందని వామపక్షాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిపియం ఆధ్వర్యంలో వామపక్షాలు కూర్మన్నపాలెం కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు కెయం శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రదానంగా విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసి ఏళ్ళ గడుస్తున్నా ఇప్పటికీ సొంత ఇనుప గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యధోరణితో ఉంటున్నాయని తెలిపారు. ప్రతీ ఏటా కోట్లలో పన్నులు చెల్లిస్తున్న కర్మాగారాన్ని కాపాడుకోవలసి భాధ్యతలు కేంద్రంపై ఉందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేసేందుకు ఆడుతున్న కుట్రలో బాగమే నని తెలిపారు. ప్రైవేటు కంపెనీలకు ఇనుప గనులు కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థకు మాత్రం గనులు కేటాయించేందుకు వెనకాడుతుందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో డ్రైవింగ్ శిక్షణకు కౌన్సెలింగ్

గాజువాక : న్యూస్‌లీడర్ యువతీ యువకులకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు చక్కని అవకాశాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ స్టీల్ న్యూ ఐటిఐ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆయన ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ ఐటిఐలో హెవీ వెహికల్, లైట్ వెహికల్ లో డ్రైవింగ్ లైసెన్సులకు శిక్షణ అందిస్తున్నాట్లు తెలిపారు.


ఈ నెల 5వ తేదీన హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ, 20వ తేదీన లైట్ వెహికల్‌లో శిక్షణలు ఉంటాయని తెలిపారు. శిక్షణలు 45 రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. హెవీ వెహికల్ శిక్షణకు ఎల్‌యంవి లైసెన్స్ ఒక ఏడాదికి పరిమితంగా ఉండాలని, లైట్ వెహికల్ శిక్షణకు ఆధార్‌కార్డు, 18 సంవత్సరాలు వయస్సు నిండి ఉండాలని తెలిపారు. యువతకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎస్‌పిడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41 వార్డు ఆశవానిపాలెంలో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. జీవీఎంసీ నిధులతో రోడ్డు నిర్మాణంకు రూ.25లక్షలతో ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఏఈ మణికుమార్ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు, పెంటకోట అజయబాబు, పివి రమణ నరసింగరావు, నాగరాజు శ్రీను, శారదా మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.

43వ వార్డులో పించన్ల పంపిణి



ఎస్‌పిడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 43 వార్డు దయానందనగర్‌లో శుక్రవారం పెన్షన్ల పంపిణీ జరిగింది. ముఖ్యంగా వికలాంగులకు, వారి ఇళ్లకు నేరుగా వెళ్లి పెన్షన్లను అందజేశారు. ప్రజా సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను అందరికీ ఇవ్వనున్నట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశానుసారం వార్డులో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఈ సందర్భంగా పాల్గొన్న వార్డు అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రములో సిఓ కనకమహాలక్ష్మి, టీడీపీ నాయకుడు శరగడం రంజిత్ కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కన్నుల పండువగా భోగలింగేశ్వరస్వామి కల్యాణం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గవరపాలెంలోని కోటవీధి శ్రీ భోగలింగేశ్వరస్వామి ఆలయంలో సర్వకామదాంబ సమేత శ్రీ భోగలింగేశ్వర స్వామి కల్యాణం గురువారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణంలో ప్రముఖ వైద్యులు మళ్ల బెనర్జీ దంపతులు, ఆలయ చైర్మన్ మళ్ల సత్యనారాయణ దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పేరూరి చినస్వామి ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కల్యాణం తిలకించడానికి గవరపాలెం పరిసర ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొణతాల గోపీకృష్ణ ప్రసాదాన్ని విరాళంగా ఆలయానికి ఇవ్వగా నిర్వాహకులు పంపిణీ చేశారు. నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ పిళ్లా కొండయ్యనాయుడు ఆర్థిక సహాయంతో అమ్మవారికి మంగళసూత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, దొడ్డి జగదీశ్వరరావు, కె. తులసీ శ్రీనివాసరావు, కర్రి మల్లేశ్వరరావు, సూరిశెట్టి నూక శివ అప్పారావు, పీలా పూర్ణచంద్రరావు, ఎ. పద్మా పాల్గొన్నారు.


కల్యాణం జరుగుతున్న దృశ్యం

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

గాజువాక : న్యూస్‌లీడర్ ప్రభుత్వం నిషేదించిన గుట్కా, పాన్‌పరాక్‌లను అక్రమంగా నిల్వ ఉంచిన ఇంటిని గాజువాక పోలీసులు తనిఖీలు చేసి నిల్వ ఉంచిన గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకోన్నారు. వివరాలు ఇలా ఉన్నయి. జీవియంసి 60వ వార్డు డ్రైవర్స్ కాలనీలో కిరాణా దుఖాణం నడుపుతున్న వ్యక్తి ఇంట్లో సుమారు 25 వేల రూపాయల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను తనికీ చేసి కనుగొన్నారు. వీటిని ఫుడ్ ఇన్స్పెక్టర్లకు స్వాదీనం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




ఛలో ఆర్కేబీచ్‌ను విజయవంతం చేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో మార్చి 4 ఆదివారం సాయంత్రం విశాఖ ఆర్కే బీచ్ వద్ద నిర్వహించబోయే కొవ్వొత్తుల నిరసన ర్యాలీలోవిజయనగరం, శ్రీకాకుళం జిల్లాలనుంచి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలైన రైల్వేజోన్, హైకోర్టు బెంచ్, విశాఖ మెట్రో రైల్, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్‌మైన్స్, ఎయిమ్స్ ఆసుపత్రి, గిరిజన విశ్వ విద్యాలయం స్వయం ప్రతిపత్తిగల ప్రాంతీయ మండలిలను ఉత్తరాంధ్రకు ఏర్పాటు చేయడం, ఉత్తరాంధ్ర, రాయలసీమకు బుందేల్‌ఖండ్ తరహా ఆర్థిక ప్యాకేజీ తదితర అంశాలపై వేల మందితో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలతో పెద్ద ఎత్తున నిరసన ఏర్పాటు చేయ్యడం జరిగిందని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని గోదావరితో మహానదిని అనుసందానం చెయ్యవలసిన అవసరముందని ఉత్తరాంధ్రలో 24 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి పూర్తిస్థాయిలో సాగునీరు సదుపాయం అందేలా సీఎం చర్యలు చేపట్టాలన్నారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు భీంపల్లి భాస్కర్, జామి ఎర్నిబాబు పాల్గొన్నారు.


ప్రత్యేక హోదా కోరుతూ ధర్నా



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసి 49 వార్డు బస్టాపు వద్ద శుక్రవారం వామపక్షలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎంజోన్ కార్యదర్శి లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రనికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వేజోన్ సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యాంజనేయ, సిపిఐ వార్డు కన్వీనర్ జి.రాంబాబు, సిపిఎం పార్టీ పెంటారావు, పైడిరాజు, బద్వా విమల పాల్గొన్నారు.

ఘనంగా మన్యుసూక్త హోమం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శుక్రవారం "మన్యుసూక్త హోమం' ఘనంగా నిర్వహించారు. ఫాల్గున పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ హోమంలో అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతినెలా పౌర్ణమినాడు "మన్యుసూక్త హోమం" నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ముందుగా తమ పేరు, గోత్రములు నమోదు చేయించుకొని రూ. 516లు చెల్లించాలని కోరారు.





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి చినరాజప్ప కుమారుడు వివాహానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, బ్రైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్‌లు హాజరై వధూవరులకు వారు ఆశీస్సులను అందించారు. వివాహానికి విచ్చేసిన మాజీ మంత్రి దాడిని, రత్నాకర్‌ను హోంమంత్రి చినరాజప్ప సాదరంగా ఆహ్వానించారు.

-అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్

3న ప్రధానోపాధ్యాయులు సమావేశం

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్ : ఈనెల 3వ తేదీన ఉదయం పదిగంటలకు శంకర సమావేశ మందిరంలో ప్రధాన ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు పీఓ శివశంకర్ తెలిపారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని ఆశ్రమ్, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్ష నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు, ఉత్తీర్ణ శాతం పెంచేందుకు పలు విషయాలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా పీఓ కోరారు .

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బార్క్ (బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్) ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణ పనులను వేగవంతం చేసి మార్చి నెలాఖరు నాటికి సంబంధిత నివేదికను అందజేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో బార్క్ జాయింట్ సెక్రటర్, ఆర్.డి , ఎ పి ఐ ఐ సి, రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అచ్యుతాపురం మండలంలో సుమారు నాలుగువేల ఎకరాల పై బడి బార్క్ ఏర్పాటుకు అవసరం ఉందన్నారు. మండలంలో గల తంతడి, చిప్పాడ గ్రామాల భూములకు సంబందించిన సమస్యలు, గ్రీవియన్స్ ఏమైన ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. భూములకు సంబందించిన ప్రభుత్వ ధరను నిర్ధారించాలన్నారు. సర్వే నెం .240 లో గల తంతడి గ్రామంలో అనాధీన భూములకు సంబందించి అవసరం ఉన్నది లేనిది తెలియ జేయాల్సిందిగా బార్క్ జాయింట్ సెక్రటరీని కోరారు. సర్వే నెం.109 లోగల చిప్పాడ భూములకు సంబందించి సమస్యలను తెలియజేయాల్సిందిగా ఎ .పి .ఐ .ఐ.సి అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో భూములను కోల్పోయే నిర్వాసితులకు నష్టపరిహారం త్వరితగతిన అందజేయాలన్నారు. గౌరవ లోకఅధాలత్ కోర్టులో భూ పరిహారానికి సంబందించి ఏమైన పెండింగ్ లు ఉంటే కోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. అదే విధంగా బార్క్‌కు కేటాయించిన భూములలో అటవీ శాఖ భూములు ఏమైన ఉంటే త్వరలో అటవీ శాఖ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు.

ఈ సమావేశంలో బార్క్ జాయింట్ సెక్రటరీ అలెగ్జాండర్, రీజనల్ డైరక్టర్ వెంకటరత్నం, జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన, అసిస్టెంట్ కలెక్టర్ మిషాసింగ్, ఎ.పి.ఐ.ఐ.సి ఇన్ చార్జి జోనల్ మేనేజర్ కె.ఎస్.పి సారధి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సత్తిబాబు, అనకాపల్లి ఆర్ డి ఓ సూర్యకళ, కలెక్టర్ కార్యాలయ జి, ఇ సెక్షన్ సూపరింటెండెంట్ లు రమణి, రామలక్ష్మి, అచ్యుతాపురం తాహసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణాల్లో నాణ్యత, ప్రమాణాలు పాటించండి

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్




విశాఖపట్నం,న్యూస్ లీడర్: మహావిశాఖనగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పలు రహదారి నిర్మాణాలు,మరమ్మతులు విషయంలో రాజీ పడవద్దని, నాణ్యత, ప్రమాణాలకు లోపిస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ హెచ్చరించారు. క్షేత్రపర్యటనలో భాగంగా నగరంలోని హనుమంతవాక, విశాలాక్షీనగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పలు రహదారులు, కాలువల నిర్మాణాలు, పారిశుద్ధ్యం, పార్కుల నిర్వహణ తదితరవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమంతవాక జంక్షన్‌లో జరుగుతున్న బ్లాక్‌టాప్ రోడ్డును ఆయన తనిఖీ చేశారు. స్మార్ట్ సిటీ కార్యక్రమంలో భాగంగా విశాలాక్షీనగర్‌లో మురళీపెయింట్స్ వద్ద జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే రవీంద్రనగర్‌లో జరుగుతున్న పలు భవన నిర్మాణాలను పరిశీలించడంతో పాటు బిల్డింగ్ ప్లాన్‌లను తనిఖీ చేశారు. అదే విధంగా హెచ్‌పీసీఎల్ జీవీఎంసీ కుదర్చుకున్న ఒప్పందం మేరకు ఆ ప్రాంతంలో జరుగుతున్న పనులను, మ్యాపును కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా స్థానికులు వివిధ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందుతున్న మహావిశాఖనగరపాలక సంస్థలో జరుగుతున్న ప్రతి పని ఎంతో ప్రతిష్టాత్మకమైనందన్నారు. స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, రహదారులు,కాలువలు, పార్కుల అభివృద్ధి చేపట్టడం జరుగుతున్నదని, కేవలం నిర్మించి వదిలేయకుండా వాటి నిర్వహణను సైతం సమర్థవంతంగా నిర్వహించుకోవల్సి వుందని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

13వ అయిస్థా చిల్డ్రన్ టోర్నమెంట్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆధ్రయూనివర్సిటీ టెన్నీస్ కోర్టులో 13వ అయిస్థా చిల్డ్రన్ టోర్నమెంట్ ఇనిగ్రేషన్ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఏపీ ఫిజికల్ డైరెక్టర్ పల్లవి విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించి ప్లేయర్స్‌ను పరిచయం చేసుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 120 మంది బాల, బాలికలు పాల్గొనుంటున్నారు. ఈ కార్యక్రమంలో నడింపిల్లి కృష్ణంరాజు, వైస్ ప్రెసిడెంట్ కె. ప్రేమ్‌చంద్, దోశ రామారావు, నరేంద్రనాద్, సెక్రటరీ డీఎస్ఎన్ రాజు, కె. అప్పలరాజు, వర్మ, చీఫ్ ఎంపైర్, కె.బాబ్జి, కోచ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పేరును తొలిగించొద్దు




గాజువాక, న్యూస్‌లీడర్: విశాఖపట్నం స్టీలు ప్లాంట్ పేరును ఉద్యోగుల గుర్తింపు కార్డు పైనే కాకుండా అనేక చోట్ల అనేక సందర్భాల్లో ఏ విధంగా తొలగించిందో వివరించే కార్యక్రమం వివిధ విభాగాల్లో మోటూరు మహాలక్ష్మి నాయుడు, పాండ్రంకి జయరాజు నాయుడు, బోండా ఎల్లాజి,మైది రామచంద్ర రావు, పట్టా రామ అప్పారావు, పి.రములునాయుడు, డి.ఆనంద్,టి.జగదీష్, ఎస్.కృష్ణారావు, శ్రీనివాస్, ఏ.వి.రమణ, తదితరులు పాల్గొని కార్మికులకు దృశ్య రూపకంగా వివిధ స్థాయిల్లో విశాఖపట్నం స్టీలు ప్లాంట్ పేరు తొలగింపు చేసిన విషయం కార్మికులకు తెలియ చెప్పారు. దీనిని అడ్డుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.




16వ వార్డు తాండ్రపాపారాయ కల్యాణమండపం దగ్గర 15 లక్షలతో సి సి రోడ్లు, డ్రైను, బి టి రోడ్లు నిర్మాణానికి వెలగపూడి రామకృష్ణ బాబు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో బొట్టా వెంకటరమణ, ఒమ్మి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు అసౌకర్యం కల్గకుండా చూడండి



శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్ : ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రం వద్ద అసౌకర్యం కలగకుండా చూడాలని ఐటిడిఎ పిఓ శివశంకర్ కోరారు .సీతంపేటలో గురుకుల బాలికల కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలనుపీఓ పరిశీలించారు. సీసీ కెమెరా ఫుటేజీలను ,అన్ని గదులను వెళ్లి తిరిగారు పరిశీలించారు. ఈయనతో పాటు పరీక్షకేంద్రం చీఫ్ సూపరిండెంట్ బి.రామారావు, గురుకుల సెల్ ఇన్చార్జ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వివిధ పోటీల్లో గెలుపొందిన విజ్ఞాన్ విద్యార్థులకు అభినందనలు




గాజువాక, న్యూస్‌లీడర్: స్థానిక దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలకి చెందిన వివిధ వ్యక్తిత్వ పోటీలలో పాల్గొని బహుమతులు గెలుపొందారని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ చల్లా నర్సింహం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థి పి. రోహిత్ రమణ 2వ సంవత్సరం ఈసీఈ, జేఎన్‌టీయు తరపున రాష్ట్రస్థాయి యువజనోత్సవంలో పాల్గొని దేశ భక్తి పద్యం అంశంలో తృతీయ బహుమతి పొందగా, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్‌టీఎల్ నిర్వహించిన వ్యాసరచన పోటీలో మొదటి సంవత్సరం సీఎస్ఈ విద్యార్థి ద్వితీయ బహుమతి పొందాడు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కళాశాల సీఈఓ పవన్‌కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహారాల డీన్ డా॥ కె. మధుసూదనరావు, ఎన్ఎస్ఎస్ పీఓ డా॥ క్రాంతికుమార్, కో-ఆర్డినేటర్ ఊర్మిళ పాల్గొన్నారు.

ముఖ్య కార్యదర్శి చేతికి సిట్ నివేదిక

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

విశాఖ భూకుంభకోణానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తుది నివేదిక ఇటీవల రాజ ధానికి చేరినట్లు తెలిసింది. విశాఖలో ప్రభుత్వ భూము లను ఆక్రమించుకోవడం, భూ దస్త్రాలను తారుమారు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో సిట్ బృందం వీటిపై దర్యాప్తు చేపట్టింది. జరిగిన కుంభకోణంలో పలువురు రెవెన్యు, సర్వే అధికారులతో పాటు, ఓ మంత్రి హస్తం కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భూముల విలువ కోట్లలో ఉండడంతో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారినట్లు తెలిసింది. దీంతో వాస్తవాలను వెలికి తీసేందుకు ప్రభు త్వం ముగ్గురు అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. డిఐజి వినీత్ బ్రిజ్‌లాల్, విశాఖ జాయింట్ కలెక్టర్ సృజన, రెవెన్యూ అధికారి విజయశేఖర్‌లు సభ్యులుగా సిట్ బృందం దర్యాప్తును ప్రారంభించింది. దర్యాప్తు సమయంలో ప్రజల నుంచి భూములకు సంబంధించి వేల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. అయితే వీటిలో తమ పరిధిలోకి వచ్చే కొన్నిటిని మాత్రమే సిట్ విచారణకు స్వీకరించింది. వివిధ కారణాల వల్ల సిట్ అభ్యర్థన మేరకు దర్యాప్తు నిడివిని రెండు సార్లు పొడిగించడం జరిగింది. ప్రభుత్వానికి, సిట్‌కు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న విశాఖ పోలిస్ కమిషనర్ టి యోగానంద్‌కు సిట్ బృందం తమ నివేదికను అందజేసింది. యోగానంద్ ఆ నివేదికను డిజిపికి, డీజీపీ ప్రభుత్వ ముఖ్య కార్యద ర్శికి అందజేస్తారని తెలిపారు. ఆ విధంగా సిట్ నివేదిక




ఇటీవల ప్రభుత్వానికి చేరినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం ఈ నివేదికపై వచ్చే బడ్జెట్ సమావేశాల అనం తరం దృష్టిసారిస్తుందని సమాచారం. సుమారు మూడు వేల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాదారుల కోరల్లో చిక్కు కుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ భారీ కుంభ కోణంలో తహసీల్దారులు, రెవెన్యు అధికారులు, వివిధ రాజ కీయ నాయకులు, అధికార పార్టీ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో సహా కొందరు ఐఏఎస్ అధికారుల ప్రమే యం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత భారీ కుంభ కోణం అనంతరం జరిగిన దర్యాప్తు నివేదికను తెరిచి చూస్తే అందరి బండారం బయటపడుతుందని అంటున్నా రు. దీంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతు న్నాయి. దోషులపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న నేపథ్యంలో భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. నివేదికలో ఎవరెవరి పేర్లు ఉన్నాయో అని, బయటపడితే ఏమవుతుందో అని మల్లగుల్లా లు పడుతున్నారు. కుంభకోణం వేల కోట్లలో ఉండడం తో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు ప్రభుత్వం తీసుకునే చర్యలు ఎటువంటి ప్రభావం చూపుతాయో అనేది ప్రశ్న.

కేంద్ర ప్రభుత్వం పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

పౌరవిమానయాన శాఖామంత్రి అశోక్‌గజపతిరాజు

విజయనగరం : కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మంత్రి అశోక్ గజపతిరాజు అధికారులను ఆదేశించారు. కేంద్ర పథకాలను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 34 శాఖల విభాగాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా స్థాయి అభివృద్ధి స మన్వయ పర్యవేక్షక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం మంజూరు చేసిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టడానికి సర్పంచ్‌లు ముందుకు రావాలని సూచించారు. నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికలతో సమస్యల



పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో తాగునీరు, సాగునీరు సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ సమన్వయంతో చేపట్టిన పనులకు సంబంధించి రూ.44 కోట్లు నిధులు కేంద్రం విడుదల చేయాల్సి ఉందన్నారు.

తహశీల్దార్‌పై దాడికి నిరసన



నల్ల బ్యాడ్జిలు ధరించి నినాదాలు చేస్తున్న తహశీల్దార్, సిబ్బంది


కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ప్రభుత్వ నిధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ కాళి ప్రసాద్ పై దాడిచేసిన వారిపై కఠినంగా శిక్షించాలని కోటబొమ్మాళి తహశీల్దార్ వాన శివబ్రహ్మానందం అన్నారు. హిరమండలంలో తహశీల్దార్ పై జరిగిన భౌతిక దాడికి నిరసనగా జిల్లా రెవెన్యూ సర్వీసులు సంఘం పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, సిబ్బంది నల్లబ్యాడ్జిలను ధరించి విధులకు హాజరై, మధ్యాహ్నా భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపతహశీల్దార్ డి. సోనికిరణ్, బి.రాజు, ఆర్.ఐ ప్రకాష్, కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

కేరళ వైద్యులు ఉన్నికృష్ణన్ రాక

విశాఖపట్నం, న్యూస్ లీడర్: మద్రిపాలెం వుడా లేఅవుట్ దరి రైతు బజారు దగ్గరలో గల ప్రముఖ కేరళ ఆయు ర్వేద పంచకర్మ సెంటర్ వైద్యరాజ్ ఔషధశాలకు ప్రముఖ కేరళ వైద్య నిపుణులు డా॥ కె.ఎమ్ ఉన్నికృష్ణన్ వస్తు న్నారని వైద్యశాల నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలి పారు. ఉన్నికృష్ణన్ ఈనెల 3,4,5వ తేదీలలో పేషెం ట్లను పరీక్షించి వైద్య నిర్వహిస్తారని తెలిపారు. స్పాండి లైటిస్, అర్థ్రైటిస్, బ్యాక్‌పెయిన్, మైగ్రేన్, సైనసైటిస్, రుమాటిసమ్, సోరియాసిస్, చర్మ రోగములు, రక్తపోటు, చెవి,ముక్కు,గొంతు సమస్యలు, పిల్లలు లేమి సమస్యలు, అధిక బరువు, ఆస్తమా, అజీర్ణ సమస్యలు, గుండె వ్యాధులు, ఎలర్జీ సమస్యలు, మధుమేహం తదితర సమ స్యలతో బాధపడుతున్న వారికి సాంప్రదాయ పద్ధతిలో చికిత్స చేయబడునని తెలిపారు. మరిన్ని వివరాలు, అపా యింట్‌మెంట్ కొరకు 9030568264, 7675861446 నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

క్రైస్తవుల స్మశాన వాటికకు స్థలం కేటాయించండి


విశాఖ క్రిస్టియన్ సెమిటరీ బోర్డు అధ్యక్షుడు జార్జ్ చీడీ



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్న క్రైస్తవుల స్మశాన వాటికను కేటాయించడంలో అలసత్వం వహించడం సరికాదని విశాఖ క్రిస్టియన్ సెమిటర్ బోర్డు అధ్యక్షుడు జార్జ్ చీడీ ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ దరి కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో చారి త్రాత్మకమైన మూడు సమాధులున్నాయని, వెల్లడించారు. సెమిట్రీ బోర్డు ఆధ్వర్యంలో రెండు వేల సంఘాలు నమోదు అయ్యాయన్నారు. ఇప్పటి వరకు ఉన్న సమాధులు నిండిపోయి ఒక గోతులు మూడు సవాలను పూడ్చవలసిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ సమస్యపై గత 2003 నుండి పోరాడుగా 2013 ప్రభుత్వం స్పందించి 2016లో కొమ్మాదిలో స్థలం కేటాయించారని అన్నారు. కాని ఆ స్థలంపై స్టే ఆర్డర్ ఉందని జీవీఎంసీ అధికారులు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి జి.మ్యాద్యూ పాల్గొన్నారు.

లింగలవలసలో దళిత తేజం - తెలుగు దేశం


టెక్కలి, న్యూస్‌లీడర్: టెక్కలి మండలం లింగలవలస పంచాయ తీలో దళిత వాడలో దళిత తేజం - తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ దళితుల అభివృద్ధికి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించడం జరిగిందని ఎంపీపీ సుందరమ్మ తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ నిరుద్యోగులకు చిన్నతరహా పెట్టుకొనేందుకు ఉపాధి



అవకాశాలు కల్పించడం అభివృద్ధి కి దోహదపడుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం చేసిన కార్య క్రమాలపై గ్రామాల్లో కరపత్రాలను పంచారు. ఆ గ్రామం యొక్క సమ స్యలు రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు దృష్టిలో పెడతా మని అన్నారు ఈకార్యక్రమంలో ఐడ్పీటీసీ కర్జిక సుప్రియ మండల పార్టీ అధ్యక్షుడు బాగది శేషగిరి రావు, మండల వైస్ ప్రెసిడెంట్, హనుమంతు రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఎస్సీ సెల్ కోశాధికారి ప్రీతిష్ చంద్ర, లయర్ వాసు ,తదితరులు హాజరయ్యారు.

సైన్స్‌ల్యాబ్‌ల నిర్వహణకు

హెచ్‌పీసీఎల్ ఒప్పందం




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జి.వి.ఎం.సి. ఉన్నత పాఠశాలల సైన్స్ ల్యాబొ రేటరీల నిర్వహణకు రూ. 38 కోట్లతో హెచ్.పి.సి.ఎల్.ఒప్పం దంపై సంతకాలు చేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మున్సిపల్ పాఠశాలను డిజిటల్ పాఠశాలలుగా రూపొందిస్తున్న తరుణంలో హెచ్.పి.సి.ఎల్ సైన్స్ ల్యాబొరేటరీల నిర్వహణకు నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హెచ్.పి.సి.ఎల్ స్ఫూర్తిగా మరింతమంది ముందుకు రావాలని, మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. హెచ్.పి.సి.ఎల్. హ్యూమన్ రిసోర్స్ ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ ఎస్.రాజారావు, పబ్లిక్ రిలేషన్స్ చీఫ్ మేనేజర్ యు.ఎస్.శర్మ, పి.ఆర్. మేనేజర్, ఎం.కె.వి. నరసింహా, ఏడిసిలు ఎస్.ఎస్.వర్మ, జి.వి.వి.ఎస్. మూర్తి, బాల్యం పిఓ ఎస్.టి.వి. రత్నకుమార్, సి.ఎం.ఓ.హెచ్. డా॥ ఎ.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యత ఇవ్వండి

అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.ఎస్. మూర్తి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధనకు 1969 నెంబర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎడిసి (జెన్) జి.వి.వి.ఎస్.మూర్తి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో జోనల్ కమిషనర్లు, ఎ.ఎం.ఓ.హెచ్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రజాభిప్రాయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభిప్రాయ సేకరణకు ప్రాధాన్యతనిచ్చి లక్ష్యాన్ని సాధించాలని అభిలషించారు. మార్చి 10వ తేదీతో పూర్తవుతున్నందున అనుకున్న లక్ష్యం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, ఏడిసిలు ఎస్.ఎస్.వర్మ, సకలారెడ్డి, యుసిడి పిడి డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రాంతంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



బిజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఆదారి కిషోర్ కుమార్ తన 379, 380 వ రోజు నిర్విరామంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ అవగాహనా కార్యక్రమాన్ని తెలంగాణాలో ముషీరాబాద్‌లో గల "గాంధీ హాస్పిటల్" ప్రాంగ ణంలో, కస్తూర్బా కాలేజ్ఆఫ్ విమెన్ ఎన్‌సిసి వర్గంతో, సికింద్రాబాద్‌లో గల కృష్ణ మందిరం "ఇస్కాన్ ఇంటర్నేషనల్ సొసైటి ఫర్ కృష్ణా కాన్సియస్నెస్"లో వరుసగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి మరియు "బాల్యమిత్ర ఫౌండేషన్" ఛైర్మన్ భరత్ తాటి, గాంధీ హాస్పిటల్ వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజేవైఎం జిల్లా ప్రెసిడెంట్ ఏ.వినయ్ కుమార్, మరియు తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వెంకట రమణి పాల్గొన్నారు.

వివాహా శుభకార్యాలకు సైతం చేతులెత్తేసిన బ్యాంకులు


కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలం కేంద్రంలో ఉన్న బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులు వివాహా, శుభ కార్యాలకు తీసుకుందామనుకున్న సమయంలో చెతులెత్తేసాయి. గడిచిన మూడు నెలలుగా ఒక్క ఏటీఎంలో కూడా డబ్బులు పెట్టటంలేదు. అసలు ఏటీఎంలు అన్ని వేళలోను మూతపడటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోటబొమ్మాళి మండల కేంద్రంలో స్టేట్‌బ్యాంకుకు సంబందించిన ఏటీఎంలు రెండు, నెంబర్ వన్‌కు సంబంధించినవి రెండు, ఆంధ్రాబ్యాంకుకు సంబందించినవి ఒకటి, ఇండియన్ బ్యాంకుకు సంబందించినవి ఒకటి ఉన్నాయి. అయినప్పటికీ దేనిలోను నగదు లేకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్నాయి. బ్యాంకు ఖాతాలో ఉన్న తమ సొమ్ము తీసుకోనేందుకు కూడా అవకాశంలేని



మూసి వున్న ఏటీఎం

పరిస్థితి, రోజంతా ఉంటే రూ. 5వేలు కూడా ఇవ్వని పరిస్థితి. దీంతో ఖాతాదారులు బియ్యం ఇచ్చి గంజి అడగుకొనే చందాన వుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక వైపు వివాహాది శుభకార్యాలు, మరోవైపు గృహనిర్మాణ పనులు కోసం అవసరమయ్యే సొమ్ము కోసం పడిగాపులు కాయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే బ్యాంకుల్లో డిపాజిట్లు చేయటం పట్ల అనాశక్తి కనబరుస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు, ప్రభుత్వాధికారులు చొరవ చూపి ప్రజలకు నోట్లు పాట్లు నుంచి విముక్తి కలిగించాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

మరుగుదొడ్లను నెలాఖారులోగా పూర్తిచేయాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: మరుగుదొడ్లు లేని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఈనెలాఖారులోగా పూర్తి చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు తర్ర రామక్రిష్ణ అన్నారు. మండలంలో గల తిలారు పంచాయతీలో తిలారు గ్రామంలో మరుగుదొడ్డు నిర్మాణాలను ఎంపీపీతో పాటు ఎంపీడీఓ ఎం. రేణుక పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి మరుగుదొడ్లు లేనివారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్లు లేని ప్రతి ఒక్కరూ నిర్మించు కోవాలని దీనికి ప్రభుత్వం రూ. 15వేలు అందిస్తుందన్నారు. ఇప్పటికే తిలారు పంచాయతీలో 80శాతం మరుగుదొడ్లు నిర్మించారని, చాల సంతోషంగా ఉందని మరో 20 శాతం నిర్మించి శతశాతం మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛ తిలారుగా చేద్దామన్నారు. మరుగుదొడ్డు నిర్మించని వారికి రేషన్, పింఛన్, ఉపాధిహామీ పనుల లేకుండా చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి. హరిప్రసాద్, పలువురు అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బెర్ముడా ట్రయాంగిల్ రహస్యాన్ని పరిశోధించనున్న

తెలుగు మీడియా ఛానల్స్



భారత మీడియా కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఇప్పటిదాకా మానవ మేధస్సుకు అంతుచిక్కని బెర్ముడా ట్రయాంగిల్ రహస్యాన్ని ఛేధించడానికి తెలుగు మీడియా సన్నద్ధమౌతున్నట్లు తెలుస్తోంది. ఎంతోమంది సైంటిస్టులు, ఎన్నో దేశాలకు చెందిన పరిశోధకులు విప్పలేని చిక్కుముడిని విప్పే బాధ్యత తెలుగు మీడియాకు దక్కుతుందని సమాచారం. నిన్న స్విట్జర్లాండులో జరిగిన ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశంలో అమెరికా, బ్రిటన్ లాంటి అగ్రరాజ్యాలు, రష్యా జపాన్ లాంటి మిత్రదేశాలు, పాకిస్తాన్ చైనా లాంటి శత్రుదేశాలు ఇలా అందరూ ముక్త కంఠంతో ఈ బృహత్ కార్యాన్ని తెలుగు మీడియాకు అప్పగించాలని ఘోషించారని విశ్వసనీయవర్గాల అభిప్రాయం. ఈ విషయంపై మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ప్రయత్నించిన ఫేకుడు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధికి చాలా ఆశ్చర్యకరమైన సంగతులు తెలిశాయి.

సినీనటి శ్రీదేవి అకాలమరణం తర్వాత తెలుగు మీడియా చేసిన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో ఒక గుర్తింపు తెచ్చిపెట్టిందని, ముఖ్యంగా బాత్ టబ్లోకి దూరి మరీ విశ్లేషణ చేసిన మహాటీవీ జర్నలిస్టుకు ప్రతిష్ఠాత్మక పులిట్జర్ అవార్డ్ ఇవ్వనున్నారని తెలిసింది. అలాగే కేసుకు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను స్టూడియోకి పిలిచి వాళ్ళ అభిప్రాయాలను కేసులోకి చొప్పించాలని చేసిన ప్రయత్నం కూడా జర్నలిజాన్ని కొత్త పుంతలు తొక్కించిందని ఐక్యరాజ్యసమితిలో ఒక బలమైన నమ్మకం ఏర్పడినట్లు వినికిడి. ఇవన్నీ గమనించిన ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు తెలుగు మీడియా మాత్రమే బెర్ముడా ట్రయాంగిల్ సమస్యను పరిష్కరించగలుగుతుందని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. విషయం తెలిసిన మీడియా ప్రతినిధులు జరిగిన పరిణామాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. బెర్ముడా ట్రయాంగిల్ సమస్యను పరిశోధించి టీవీ9 అన్వేషణ కార్యక్రమంలో టెలికాస్ట్ చెయ్యాలని ఇప్పటికే ప్రణాళికలు రచించినట్లు తెలుస్తోంది. మరోవైపు బెర్ము డా ట్రయాంగిల్ మీద అర్కే మర్క్ సునిశిత విశ్లేషణ ఉండాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే విమర్శకులు మాత్రం తెలుగు మీడియాకు బెర్ముడా ట్రయాంగిల్ సమస్యకు ఫ్యామిలీ ప్లానింగ్ ట్రయాంగిల్‌కు మధ్య తేడా అర్థే తెలియదని, కాబట్టి ఈ పరిశోధన ఫలితం ఎలాగైనా ఉండచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీరవ్ మోదీ అమెరికాలో ఉన్నాడా?



వాషింగ్టన్:

సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఆచూకీ ఇంతవరకూ తెలియలేదు. ఆయన అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ వార్తలను ధ్రువీకరించలేమని అమెరికా చెబుతోంది. దీంతో నీరవ్ మోదీ ఎక్కడున్నారన్నదానిపై సందిగ్ధత నెలకొంది.

'నీరవ్ మోదీ అమెరికాలోనే ఉన్నారు అని మీడియాలో వస్తున్న వార్తల గురించి విన్నాం. అయితే వాటిని మేం ధ్రువీకరించలేం' అని అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు చెప్పారు. అయితే నీరవ్‌పై దర్యాప్తులో భారత అధికారులకు అమెరికా న్యాయశాఖ సహాయపడుతుందని తెలిపారు. కాగా.. దీనిపై న్యాయశాఖ ఇంతవరకూ స్పందించలేదు. దీంతో నీరవ్ మోదీ ఆచూకీపై సందిగ్ధత ఏర్పడింది.

పంజాబ్ నేషనల్ బ్యాంకు జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్‌లతో నీరవ్ మోదీ, ఆయన బంధువైన మెహుల్ ఛోక్సీ విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి రూ. 12వేలకోట్లకు పైగా రుణాలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో నీరవ్, ఛోక్సీలపై సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కుంభకోణం వెలుగులోకి రావడానికి చాలా రోజుల ముందే నీరవ్, ఛోక్సీ, ఇతర కుటుంబసభ్యులు దేశం విడిచి వెళ్లిపోయారు. నీరవ్ వెంటనే భారత్‌కు రావాలని సీబీఐ ఆదేశించినప్పటికీ.. ఆయన పట్టించుకోలేదు సరికదా తనకు విదేశాల్లో వ్యాపారాలున్నాయని భారత్‌కు రాలేనని తేల్చిచెప్పారు. దీంతో నీరవ్‌ను రప్పించేందుకు సీబీఐ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే నీరవ్, ఛోక్సీలపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది.

కవర్‌పేజీపై వివాదంలో కేసు నమోదు

కేరళలో 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్' ప్రచారం



తిరువనంతపురం :

బహిరంగంగా పసిబిడ్డకు పాలిస్తే తప్పేంటని అమ్మలకు బాసటగా నిలుస్తూ ప్రముఖ మళయాళ మ్యాగజైన్ 'గృహ లక్ష్మీ' ప్రత్యేక సంచికను విడుదల చేసింది. ఈ మ్యాగజైన్‌పై సోషల్ మీడి యాలో ఓ వైపు ప్రశంసల జల్లు కురుస్తుండగా మరోవైపు కొన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మ్యాగజైన్ కవర్ పేజీపై దుబాయ్‌కి చెందిన మళయాళీ మోడల్ గిలు జోసెఫ్ పాలిస్తున్న ఫొటోను ప్రచురించారు. ఈ ఫొటోపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం నెలకొంది. ఉద్దేశం మంచిదైనా పెళ్లికాని జోసెఫ్ ఫొటోను ముద్రించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కవర్ పేజీపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వినోద్ మాథ్యూ అనే కేరళ న్యాయవాది మహిళల అసభ్య ప్రాతినిధ్య (నిషేధం) చట్టం, 1986 కింద మ్యాగజైన్ పబ్లిషర్, మోడల్ జోసెఫ్‌లపై ఫిర్యాదు చేశారు. మోడల్ జోసెఫ్ పాలిస్తున్న కవర్‌పేజీపై 'మేం పాలిస్తున్నాం.. తదేకంగా చూడకండి.. అని తల్లులు కేరళకు చెబుతున్నారు' అనే క్యాప్షన్‌తో సదరు పబ్లిషర్ మ్యాగజైన్‌ను గురువారం విడుదల చేశారు. తల్లులు బహిరంగంగా శిశువులకు పాలు ఇవ్వడంలో తప్పులేదన్న అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని మ్యాగజైన్ ఎడిటర్ పేర్కొన్నారు.

గుప్తా స్కాంతో బీవోబీకి సౌత్ ఆఫ్రికా దెబ్బ



జోహన్నెస్‌బర్గ్:

అధ్యక్షుడు రాజీనామాకు దారితీసిన గుప్తా స్కాంపై సౌత్ ఆఫ్రికా ప్రతిపక్ష పార్టీ డెమొక్రాటిక్ అలయన్స్(డీఏ) ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) పై క్రిమినల్ చర్యలకు సిద్ధపడుతోంది. ఈ మేరకు హిందూ ఒక కథనాన్ని ప్రచురించింది. ది హిందూ, ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్‌పీ) చేపట్టిన ఒక వివరణాత్మక దర్యాప్తు నేపథ్యంలో ప్రతిపక్షపార్టీ బీవోబీపై చర్యలకు దిగనుందని నివేదించింది.

సీనియర్ బ్యాంకు అధికారులు గుప్తా కుటుంబం యాజమాన్యంలోని కంపెనీలతో సహా, సహారా గ్రూపుకు చెందిన వివిధ కంపెనీలకు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ సంస్థల నుండి పెద్ద ఎత్తున, వివరణ లేని చెల్లింపులు చేశారనేది ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా జూనియర్ ఉద్యోగులు లేవనెత్తిన అనుమానాస్పద లావాదేవీల నివేదికలను (ఎస్.ఆర్.ఎస్) ఉద్దేశపూర్వకంగానే దాచిపెట్టారని విమర్శించింది. జోహాన్నెస్‌బర్గ్‌లో బీవోబీ బ్రాంచ్‌లో ఈ అక్రమ లావాదేవీలు ఎక్కువగా 2016 లో నమోదైనట్టు గుర్తించింది. ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డీఏ భావిస్తోంది. ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ చట్టం 29, 52 సెక్షన్ల ప్రకారం దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. ఈ భారీకుంభకోణంపై తమ పోరాటం కొనసాగుతుందని డీఏ పార్టీ ప్రతినిధి నటాషా మజ్జోన్ స్పష్టం చేశారు. 1990లలో భారతదేశం నుంచి వలస వెళ్లిన గుప్తా బ్రదర్స్ అతుల్, అజయ్, రాజేష్ - దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమా సహకారంతో బిలియన్ డాలర్ల కుంభకోణానికి పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వాన్ని ప్రభావితం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత సంతతికి చెందిన గుప్తా కుటుంబంతో జుమాకు సన్నిహిత సంబంధాలు వివాదాస్పదంగా మారాయి. వీటితోపాటు పలు అవినీతి ఆరోపణలు. చివరకు అధికార ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఒత్తిడి ఈ ఏడాది ఫిబ్రవరి 14న జుమా రాజీనామాకు దారితీసింది. అదే రోజున, జోహెన్నెస్ బర్గ్‌లోని గుప్తా భవనంపై పోలీసులు దాడి చేయడంతోపాటు అజయ్‌గుప్తాకు అరెస్ట్ వారెంట్ జారీ అయిన సంగతి తెలిసిందే. అలాగేమాజీ ప్రెసిడెంట్ కొడుకు దుద్వ్యాజనే సహా, ముగ్గురు గుప్తా సోదరులు దుబాయ్‌కి పారిపోయారని భావిస్తున్నారు. మరోవైపు సౌత్ ఆఫ్రికాలో కార్యకలాపాలను నిలిపివేయాలని బీవోబీ నిర్ణయించింది. తమ కార్యకలాపాలు ఎప్పుడూ ఆ దేశంలోని చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే కొనసాగాయని వివరించింది.

త్రిపుర మంత్రి ఖగేంద్ర జమాతియా కన్నుమూత



అగర్తలా :

త్రిపుర కృష్ణపూర్ సిపిఎం అభ్యర్థి, మత్స్యశాఖ మంత్రి ఖగేంద్ర జమాతియా (64) శుక్రవారం ఢిల్లీలో కన్నుమూశారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో అనారోగ్యం బారిన పడటంతో ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరగా చికిత్స పొందుతూ మృతి చెందారు. జమాతియా 1983లో సిపిఎంలో చేరారు. 1988 నుండి కృష్ణపూర్ నియోజకవర్గం నుండి ఆరుసార్లు గెలిచి, ఓటమి ఎరుగని నేతగా పేరు తెచ్చుకున్నారు. ఆయన భౌతికాయాన్ని త్రిపురకు తరలిస్తారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థులంతా మేధావులుగా తయారవ్వాలి

ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు



అటల్‌టింకరింగ్ ల్యాబ్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:

ఈతరం విద్యార్థులంతా మేధావులుగా తయారవ్వాలని ఉత్తరనియోజకవర్గం ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు తెలిపారు. శుక్రవారం ద్వారకానగర్ శ్రీకృష్ణా విద్యామందిర్‌లో ఏర్పాటుచేసిన అటల్‌టింకరింగ్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఐఎం విద్యను అందుకోవడానికి 6నుంచి 10వతరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. నీతిఅయోగ్ ద్వారా ల్యాబ్ ఏర్పాటు, నిర్వహణలకు కేంద్రం నిదులు మంజూరు చేసిందన్నారు. నగరంలో ఉన్న అన్నిపాఠశాలల్లో మొదటి రిస్థానాల్లో ఈపాఠశాల నిలిచేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. విలువలతో కూడిన విద్య కొన్ని పాఠశాలల్లోనే అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో భారతీయ విద్యాకేంద్రం చైర్మన్ ఏ. నారాయణరావు, కార్యదర్శి జి.సుబ్రహ్మణ్యం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా చినరాజప్ప కుమారుడి వివాహం



కాకినాడ:

ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప కుమారుడి వివాహ వేడుక గురువారం రాత్రి కాకినాడ జేఎన్‌టీయూ ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు జిల్లా నుంచే కాకుండా ఉభయ రాష్ట్రాల నుంచి పలువురు నాయకులు తరలివచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ వేడుకకు హాజరై నూతన వధూవరులు రంగనాగ్, సుజనలను ఆశీర్వదించారు. రాత్రి 9గంటల ప్రాంతంలో సీఎం చంద్రబాబు వేదిక వద్దకు వచ్చారు. వధూవరులను ఆశీర్వదించిన కొద్దిసేపటికే తిరుగు ప్రయాణమయ్యారు. మంత్రులు అచ్చెన్నాయుడు, కాలువ శ్రీనివాసులు, కేఎస్ జవహర్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి పీతల సుజాత తదితరులు వేడుకకు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. శాసన మండలి ఛైర్మన్ ఫరూక్, ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, డీసీసీబీ ఛైర్మన్ వరుపుల రాజా, తెదేపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నామన రాంబాబు, పిల్లి సత్తిబాబు, తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, దాట్ల బుచ్చిబాబు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పులపర్తి నారాయణమూర్తి, అయితాబత్తుల ఆనందరావు, గొల్లపల్లి సూర్యారావు, చిర్ల జగ్గిరెడ్డి, వేగుళ్ళ జోగేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్, వంతల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, మానేపల్లి అయ్యాజీవేమా, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, పాముల రాజేశ్వరీదేవి, దొమ్మేటి వెంకటేశ్వర్లు, పొన్నాడ సతీష్‌కుమార్, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, తదితరులు వివాహ వేడుకకు హాజరయ్యారు.

అన్ని రంగాల్లోనూ క్రీడా స్ఫూర్తి ఉండాలి


'స్వాతి' కృష్ణారెడ్డి మేడపాటి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

ప్రతి ఒక్కరిలోనూ క్రీడా స్ఫూర్తి ఉండాలని స్వాతి ప్రమోటర్స్ మేడపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వాతి ప్రమో టర్స్ కార్పొరేట్ కార్యాలయంలో ' ఫిజియో వైజాగ్ క్రికెట్ 2018' పోస్టర్ ట్రోఫీ, టోర్నమెంట్ టీ షర్టులను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజియోథెరపిస్ట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఫీజియోథెరఫీ ప్రాక్టీషనర్ల నడుమ క్రికెట్ నిర్వహణ అభినందనీయం అన్నారు. క్రికెట్ క్రీడ ప్రపంచ వ్యాప్తం అన్నారు. అన్ని రంగాల వారు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుని సమాజం లో మేటిగా నిలవాలని ఆశించారు. ఫీజి యోథెరఫీ రంగంలోని విశాఖ జిల్లాకు చెందిన వారికి స్వాతి ప్రమోటర్స్ సౌజన్యం తో ఈ నెల 2వ తేదీన అల్వార్‌దాస్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను అభినందిం చారు. యెల్లో ఫైటర్స్, రెడ్ రేంజర్స్, బ్లూ స్ట్రైకర్స్ టీంలు ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగస్తులవడం అభినం దనీయం అన్నారు. ఫిజియో థెరపిస్టులకు తొలిసారిగా క్రికెట్ టోర్నమెంట్ జరుపుతుండటం పట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. స్వాతి ప్రమోటర్స్ సంస్థ ఈ ఈవెంట్‌లో భాగస్వామ్యం అవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహక అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ టోర్నీకి చీఫ్ ప్యాట్రన్‌గా డాక్టర్ సిద్ధార్థ దార, డాక్టర్ రవిరాజు, కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ ప్రదీప్‌యన్ వ్యవహరిస్తున్నారని చెప్పారు. ట్రోఫీ, పోస్టర్, టోర్నమెంట్ టీ షర్టులను ఈ సందర్భంగా ఆవిష్కరించగా డాక్టర్ హరీష్ జాస్తి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో శ్రీవారి ఆర్జితసేవా టికెట్లు విడుదల



తిరుపతి

శ్రీవారి ఆర్జిత సేవలకు సంబంధించిన 2018 జూన్ నెల కోటాలో మొత్తం 56,424 టికెట్లను విడుదల చేశారు. ఉదయం 10 గంటల నుండి ఆన్ లైన్‌లో అందుబాటులో ఉంటాయని టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఆన్‌లైన్ డిప్ విధానంలో 11,149 సేవా టికెట్లు విడుదల, ఇందులో సుప్రభాతం 7,854, తోమాల-అర్చన 240, అష్టదళపాద పద్మారాధన 180, నిజపాద దర్శనం 2875 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో జనరల్ కేటగిరిలో మొత్తం 45,275 సేవాటికెట్లు కాగా, వీటిలో విశేషపూజ 11,25, కల్యాణం 10,875, ఊంజల్‌సేవ 2900, ఆర్జితబ్రహ్మోత్సవం 6,235, వసంతోత్సవం 9,890, సహస్రదీపాలంకారసేవ 14,250 ఉన్నాయని వివరించారు.

క్రైస్తవ మతగురువు దారుణ హత్య!

కోచి:

మలయత్తూర్‌లోని ప్రఖ్యాత సిరియన్-మలబార్ క్యాథలిక్ పుణ్యక్షేత్రం అధిపతి, సీనియర్ మతగురువు జేవియర్ థెలక్కట్ (52) దారుణ హత్యకు గురయ్యారు! ఆలయ మాజీ ఉద్యోగి జానీ.. బాగా పదునైన ఆయుధంతో ఆయనను పొడిచి చంపాడు. ఇక్కడకు సమీపంలోని కురుసుముడి కొండపై త్వరలో ఆధ్యాత్మిక వారోత్సవాలు జరుగనున్నాయి. ఏర్పాట్లను పరిశీలించేందుకు జేవియర్ గురువారం కొండపైకి వెళ్తుండగా... జానీ పదునైన ఆయుధంతో ఆయనను పొడిచి, పారిపోయాడు. ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించినా, ప్రాణాలు నిలవలేదు. జానీని మూడు నెలల క్రితం విధుల నుంచి తొలగించడంతో కక్ష పెంచుకునే జేవియర్‌ను హత్యచేసి ఉంటాడని భావిస్తున్నారు.

మళ్లీ పెళ్లి కోసం విడాకులు ఇవ్వండి: ఒమర్





న్యూఢిల్లీ:

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విడాకుల కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తమ వివాహబంధం తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతిందనీ.. కాబట్టి మరో వివాహం చేసుకునేందుకు వీలుగా భార్య పాయల్ నుంచి విడాకులు ఇప్పించాలని విన్నవించారు. వాదనలు విన్న జస్టిస్ సిద్ధార్థ మ్రిదుల్, జస్టిస్ దీపా శర్మల ధర్మాసనం.. ఈ విషయమై ఏప్రిల్ 23లోగా స్పందనను తెలియజేయాలని పాయల్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌ను త్వరితగతిన విచారించాలన్న ఒమర్ విజ్ఞప్తిపై కూడా పాయల్ అభిప్రాయాన్ని హైకోర్టు కోరింది. 2016, ఆగస్టు 30న తనకు పాయల్ నుంచి విడాకులు మంజూరు చేయాలని కోరుతూ ఒమర్ ట్రయల్‌కోర్టును ఆశ్రయించగా.. ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. తమ వివాహబంధం కోలుకోలేనంతగా దెబ్బతిందని నిరూపించడంలో ఒమర్ విఫలమయ్యారని అప్పట్లో కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఒమర్, పాయల్‌లకు 1994, సెప్టెంబర్ 1న వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. అయితే 2007లో ఒమం-పాయల్‌ల మధ్య మనస్పర్థలు తలెత్తడంతో 2009 నుంచి వీరు విడిగా ఉంటున్నారు.

ఇంకా షాక్‌లోనే.. ఆ నవ వధువు



భువనేశ్వర్ :

ఇటీవల ఓ పెళ్లిలో వచ్చిన కానుక పేలడం వధూవరుల కుటుంబాల్లో విషాధం నింపిన విషయం తెలిసిందే. గిఫ్ట్ ప్యాక్ బాంబు షాక్ నుంచి వధువు ఇంకా తేరుకోలేదని, భర్తను కోల్పోయానన్న వార్తను ఆమె జీర్ణించుకోలేక పోతుందని కుటుంబీకులు చెబుతున్నారు.

ఆ వివరాల్లోకెళ్తే.. స్థానికంగా ఉండే సౌమ్య శేఖర్ సాహూకి రీమా అనే యువతితో ఈ నెల 18వ తేదీన వివాహం జరగ్గా.. 21వ తేదీన రిసెప్షన్ నిర్వహించారు. ఫిబ్రవరి 23న ఒడిషా బోలన్‌గిర్ జిల్లాలోని పట్నాఘడ్‌లో రిసెప్షన్ గిఫ్ట్ ప్యాక్‌లను వరుడు చూస్తున్నారు. ఓ గిఫ్ట్ గట్టిగా ప్యాక్ చేయడంతో వంటింట్లోకి వెళ్లిన వరుడు సౌమ్య శేఖర్ చాకుతో ప్యాక్ ఓపెన్ చేయగానే పెద్ద శబ్దంతో అది పేలిపోయింది. అతడి వెనకాలే వచ్చిన నానమ్మ అక్కడికక్కడే చనిపోగా, దంపతులు సౌమ్య శేఖర్, రీమాలు తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రికి తరలిస్తుండగానే వరుడు మృతిచెందగా, 35 శాతం కాలిన గాయాలతో ఉన్న నవ వధువు రీమాకు వైద్యులు ఇంకా చికిత్స చేస్తున్నారు. రీమా సోదరుడు శేఖర్ ఈ దారుణ ఘటనపై స్పందించారు. 'నా సోదరి రీమాకు బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌తో వివాహం చేశాం. కానీ కొన్ని రోజులకే ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించలేదు. రీమా ఇంకా గిఫ్ట్ బాంబ్ పేలిన షాక్ నుంచి బయటకు రాలేదు. భర్త చనిపోయిన విషయాన్ని ఆమె జీర్ణించుకోలేక పోతుంది. అయితే వంటింట్లోనే బాంబు పేలినా అక్కడే ఉన్న సిలిండర్ పేలలేదు. అయితే సిలిండర్ పేలకుండా ఉన్నందుకు రెండు కుటుంబాలు ప్రాణాలతో ఉన్నాయని సంతోషించాలా.. లేక సోదరి భర్త, అతడి నానమ్మ చనిపోయారని బాధపడాలో తెలయని పరిస్థితి మాది. నా సోదరికి శరీరం ఎడమభాగంలో తీవ్ర కాలిన గాయాలయ్యాయి. దెబ్బతిన్న ఎడమ చెవి, ఎడమ కన్ను పని చేస్తాయో లేదో. ఆమె ఈ షాక్ నుంచి తెరుకోవడానికి మరింత కాలం పడుతుందని'వధువు సోదరుడు శేఖర్ వివరించారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని పట్నాఘడ్ ఎమ్మెల్యే, బీజేపీ నేత కేవీ సింగ్ దేవ్ ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ను కోరారు. మరోవైపు తమ రెండు కుటుంబాలకు శత్రువులు లేరని, ఎవరిపై అనుమానం లేదని చెప్పడంతో నిందితులను పట్టుకోవడంలో జాప్యం జరుగుతోందని పోలీసులు తెలిపారు.

ట్రంప్ కొడుకుకు కవర్ పంపిన వ్యక్తి అరెస్ట్



న్యూయార్క్:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్ ఇంటికి ఇటీవల వచ్చిన ఓ కవర్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కవర్ పంపించిన వ్యక్తిని ఎఫ్‌బీఐ అధికారులు పట్టుకున్నారు. మసాచుసెట్స్‌కు చెందిన డేనియల్ ఫ్రిసీల్లో ఈ ఎన్వెలప్ పంపినట్లు గుర్తించారు. అందులో బెదిరింపు లేఖతో పాటు ఏదో తెల్లని పౌడర్ పంపించాడు. మసాచుసెట్స్‌లోని బీవెర్లీ ప్రాంతానికి చెందిన 24ఏళ్ల డేనియల్ ఇలా బెదిరింపు లేఖలను అయిదుగురికి పంపిచినట్లు గుర్తించారు. ట్రంప్ జూనియర్‌కు పంపిన లేఖలో ఆయన చాలా భయంకరమైన వ్యక్తి అని, ఆయనను తీవ్రంగా ద్వేషిస్తున్నానని రాశాడు. అధికారులు అతడిపై బెదిరింపులకు పాల్పడిన నేరంపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. డేనియల్ ఫేస్‌బుక్ పోస్ట్ ఆధారంగా అతడిని గుర్తించారు. ఆ లేఖలకు సంబంధించిన చాలా వార్తలను అతడు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు.

ఇటీవల ఆ కవర్ న్యూయార్క్‌లోని ట్రంప్ జూనియర్ ఇంటికి వచ్చినప్పుడు ట్రంప్ జూనియర్ భార్య వానెస్సా ట్రంప్ దాన్ని తెరిచారు. దీంతో పౌడర్ మీదపడి స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. విచారణ అనంతరం ఆ పౌడర్ ప్రమాదకరమైందేమీ కాదని ధ్రువీకరించిన సంగతి తెలిసిందే. డేనియల్ ఇలాంటి బెదిరింపు లేఖలను ఓ సెనేటర్‌కు, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రొఫసర్‌కు, కాలిఫోర్నియాలోని ఓ అటార్నీకి, కాలిఫోర్నియాలో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేయాలనుకున్న మరో వ్యక్తికి పంపించాడు.

శ్రద్ధాంజలి



మంచికి మారుపేరుగా నిలిచి, అందరినీ ఆప్యాయంగాల పలుకరిస్తూ ప్రతీ ఒక్కరి మనసులలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్న మీ మరణం మమ్ములను కలచివేసింది. దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి విల్లూరి సింహాలక్ష్మి గారు
W/o. (లేటు విల్లూరి రామారావు)
మరణం : 19-02-2018

కుమారుడు : విల్లూరి శ్రీనివాసరావు
కోడలు : విల్లూరి మహాలక్ష్మితులసి
మనుమలు : విల్లూరి రామ్‌సాయిరాహుల్, విల్లూరి అఖిల్
బావ : విల్లూరి నాగన్న-పూర్ణమ్మ
కుమారుడు : విల్లూరి శ్రీనివాసరావు (లింగ)-విజయ
మనుమడు : వివేక్
మరిది : విల్లూరి సూరిబాబు - నూకరత్నం
కుమారుడు : విల్లూరి నాగేశ్వరరావు-కళ్యాణి
మనుమలు : విల్లూరి శివయ్య, ప్రకాష్, నారాయణ
తమ్ముళ్లు : బుద్ధ శివాజీ, కొణతాల నాగేశ్వరరావు, కొణతాల సూర్యప్రకాష్, మద్దాల సత్యనారాయణ
కుమార్తెలు-అల్లుళ్లు :
వేగి సత్యవతి (లేటు) - అప్పలకొండ (లేటు)
కొణతాల కుమారి - సూర్యప్రకాష్
యల్లపు మాధవి - ప్రసాద్
పెంటకోట వేదలక్ష్మి - నాయుడు
కర్రి నాగు - శివబలరామ్
మనుమలు : కె. చంద్రశేఖర్, కె. క్రిష్ణయ్య, కె. వాసు, కె. మేఘనాధ్

కుమార్తె-అల్లుడు : కొణతాల సరోజ - రాజేంద్ర
మనుమరాలు : ఆడారి గీతారాణి-వాసుబాబు
మనుమడు : కొణతాల చిరంజీవి-హిమబిందు
కుమార్తె : కాండ్రేగుల నాగమణి-శివనాయుడు
మనుమరాలు : పాలిమెర క్రాంతి-సురేష్
మనుమరాలు : పెంటకోట పావని-రాము
కుమార్తె : చదరం శ్రీదేవి
మనుమరాండ్రు : కర్రి కోమలి, అమరనాధ్, చదరం శ్రీలక్ష్మి
పిన్ని : మద్దాల అచ్చియ్యమ్మ
అక్క-బావ :
కాండ్రేగుల సుబ్బరాయమ్మ- అప్పలనాయుడు
కుమారుడు : కె.టి.వి. సత్యనారాయణ
కోడలు : మహాలక్ష్మమ్మ
కుమారుడు : కె.ఎస్.ఆర్.ఎ. నాయుడు కోడలు : భవాని
మనుమలు, మనుమరాండ్రు : శరగడం అరుణ, శిమ్మినాయుడు, కాండ్రేగుల శివనాయుడు, హైమా, కాండ్రేగుల మోహన్‌రావు, కాండ్రేగుల చైతన్య
అన్న : శిలపరశెట్టి ఆదినారాయణ (లేటు)
వదిన : అప్పలమణి
మేనల్లుడు : శిలపరశెట్టి నాగేశ్వరరావు-జయశ్రీ
మేనల్లుళ్లు : శిలపరశెట్టి రాంకీ, శిలపరశెట్టి శ్రీరామ్

శ్రీ శ్రీనివాసా జ్యూయలర్స్ స్టాఫ్
అంజనా జ్యూయలర్స్ స్టాఫ్
NEW METRO SHOES స్టాఫ్

పెద్దకర్మ : తేది 3-3-2018 శనివారం రింగ్‌రోడ్డు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎదురుగా గల మా స్వగృహము నందు జరుపబడును

శ్రద్ధాంజలి



మంచితనంతో అందర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... మమతానురాగాలను పంచే మహోన్నతవ్యక్తిత్వం గల కీ॥శే॥ శ్రీమతి ఆళ్ళ లక్ష్మి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి ఆళ్ళ లక్ష్మి గారు
మాజీ సర్పంచ్
మరణం : 20-2-2018

గౌరీ సేవా సంఘం
గోపాలపట్నం

శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీమతి విల్లూరి సింహాలక్ష్మి గారు
W/o. (లేటు విల్లూరి రామారావు)
మరణం : 19-02-2018

మా మిత్రుడు శ్రీ శ్రీనివాస జ్యూయలర్స్ అధినేత విల్లూరి శ్రీనివాసరావు గారి మాతృమూర్తి కీ॥శే॥ శ్రీమతి విల్లూరి సింహాలక్ష్మి గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. వారికుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...

మళ్ల సురేంద్ర
విశాఖ అర్బన్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు
జన్మభూమి కమిటీ సభ్యులు

శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీమతి విల్లూరి సింహాలక్ష్మి గారు
W/o. (లేటు విల్లూరి రామారావు)
మరణం : 19-02-2018

మా మిత్రులు, శ్రేయోభిలాషి శ్రీ శ్రీనివాస జ్యూయలర్స్ అధినేత విల్లూరి శ్రీనివాసరావు గారి మాతృమూర్తి కీ॥శే॥ శ్రీమతి విల్లూరి సింహాలక్ష్మి గారి అకాలమరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. వారికుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...

మళ్ళ దివాకర్, శ్రీ రామా జ్యూయలర్స్
కొణతాల లక్ష్మణకుమార్, S/o. మల్లు నాయుడు సన్స్
కోరుకొండ రామచంద్రరావు, శ్రీ రామచంద్ర జ్యూయలర్స్
ముప్పన లింగేశ్వరరావు, మసీదువీధి
బి. సంజయ్‌కుమార్, విజయలక్ష్మి జ్యూయలర్స్

అమృతమూర్తికి అశ్రుతాంజలి



కీ॥శే॥ శ్రీమతి విల్లూరి సింహాలక్ష్మి గారు
W/o. (లేటు విల్లూరి రామారావు)
మరణం : 19-02-2018

మంచితనానికి,స్నేహానికి విలువనిస్తూ, అందరి శ్రేయస్సును కోరే మంచి వ్యక్తిత్వం గల మా మిత్రులు శ్రీ శ్రీనివాసా జ్యూయలర్స్ అధినేత గారి మాతృమూర్తి అయిన కీ॥శే॥ విల్లూరి సింహాలక్ష్మి గారి మరణం మా అందరికీ తీరనిలోటు. అందర్నీ వదిలి దైవసన్నిధికి చేరిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

సూరిశెట్టి గణేశ్వరరావు
ప్రొప్రయిటర్ : శ్రీలక్ష్మి గణేష్ జ్యూయలర్స్,
షాపు నెం. 4, శాంతి కళ్యాణ మండపం దగ్గర, పెందుర్తి

సూరిశెట్టి రామలింగ జగ్గ అప్పారావు
ప్రొప్రయిటర్ : శ్రీ శ్రీ బాలాజీ జ్యూయలర్స్, పెందుర్తి

పెదకర్మ : తేది 3-3-2018 శనివారం అనకాపల్లి రింగ్‌రోడ్డులో వారి స్వగృహమునందు జరుగును

శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీమతి ఆళ్ళ లక్ష్మి గారు
మాజీ సర్పంచ్
మరణం : 20-2-2018

నిరంతరం కుటుంబ అభివృద్ధికి కృషి చేస్తూ అందరికీ తలలో నాలుకలా వుంటూ.. మాకు భవిష్యత్‌కు బంగారు బాటలు వేసి అనతికాలంలోనే భగవంతుని వద్దకు చేరి, భౌతికంగా మమ్ములను విడిచినను మీ మధుర జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనే వుంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని సదా ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ...

భర్త : ఆళ్ళ సన్యాసిరావు
కుమారుడు : ఆళ్ళ శ్రీనివాస్ కోడలు : ఆళ్ళ అర్చన
మనుమలు : ఆళ్ళ అభిషేక్, కార్తికేయ
కుమారుడు : ఆళ్ళ సతీష్
కుమార్తె : బిహెచ్. వెంకటలక్ష్మి అల్లుడు : త్రినాధరావు
మనుమడు : షణ్ముఖస్వామి మనుమరాలు : ఎ.ఎస్.కోమలి
మరియు బంధుమిత్రులు, కుటుంబసభ్యులు

పెదకర్మ : తేది 3-3-2018 శనివారం కోటనరవలోని మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపరచడమైనది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖ రూరల్
విశాఖపట్నం
శనివారం 3-3-2018

3న కళ్యాణ మండపం ప్రారంభం

పరవాడ, న్యూస్‌లీడర్:
పరవాడ మండలంలో గత ఈబోనంగి పంచాయతీ కొనబువానిపాలెం గ్రామంలో శనివారం ఉదయం నూతన కళ్యాణ మండప ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయని గ్రామ సర్పంచ్ బొద్దపు నూకరత్నం శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈబోనంగి సోలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, శ్మశానవాటికలను కూడా ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పెందుర్తి శాసన సభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరుకావాలని నూకరత్నం తెలిపారు.

ప్రత్యేక హోదా విభజన హామీపై రిలే నిరాహార దీక్ష



నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు

మాడుగుల, న్యూస్‌లీడర్:
ప్రత్యేక హోదా, విభజన హామీలపై పోరాడాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మాడుగుల బస్టాండ్ ఆవరణలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యన్నంశెట్టి సీతారామ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చీడికాడ జెడ్పీటీసీ పోలిపర్తి సత్యవతి, ఎంకే వల్లాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు కోట్ని వరహాల రాజు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టా మురళీ కృష్ణ, గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు యన్నంశెట్టి సీతారామ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన కేటాయింపులు ఇవ్వలేదని, దీని కారణంగా రాష్ట్ర ప్రజలలో తీవ్ర ఆందోళన ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదాతో సహా ఎన్నో హామీలు ఇచ్చిన బీజేపీ రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా ముంచిందన్నారు. చిన్న రాష్ట్రాల సిద్ధాంతంతో బీజేపీని ఆంధ్రప్రదేశ్‌ను విభజించాలని కాంగ్రెస్‌తో జట్టు కట్టిందన్నారు. చంద్రబాబునాయుడు, వెంకయ్యనాయుడు రాష్ట్రం అంతా తిరిగి కేంద్రం అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇచ్చేది తామేనని ప్రచారం చేశారన్నారు. బీజేపీ, టీడీపీ గద్దెనెక్కి నాలుగు సంవత్సరాలు గడిచినా విభజన చట్టంలోని హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చే వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం డివిజన్ కార్యదర్శి కర్రి భవానీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డివిజన్ కన్వీనర్ బీటీ దొర, ఉత్తరాంధ్ర చర్చావేదిక నాయకులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, కొప్పు వరహామూర్తి పాల్గొన్నారు.

కశింకోటలో.. మండల కేంద్రమైన కశింకోటలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ప్రత్యేక హోదా ఆంధ్రా హక్కు అని, రాష్ట్రాన్ని విభజించేటపుడు ఇచ్చిన హామీలని నెరవేర్చాలని శుక్రవారం అఖిలపక్ష సంఘ నాయకులు నిరాహార దీక్ష చేట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌పార్టీ అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించి అప్పటి ప్రతిపక్షపార్టీ అయిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని, పార్లమెంట్‌లో వెంకయ్యనాయుడు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేసిన వెంకయ్యనాయుడు, అధికారంలోకి వచ్చిన తరువాత హోదా సంగతి మరచిన బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరన్నారు. వెంకయ్యనాయుడుకు ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చి నోరు కట్టేశారన్నారు. ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ఎంపీలు బీజేపీ ప్రభుత్వంపై ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్‌కె రహమాన్, జిల్లా హైందవ జాయింట్ కార్యదర్శి డీడీ వరలక్ష్మి దీక్షలో పాల్గొన్నారు. వీరిని ఆటో యూనియన్ సభ్యులు వెంకటరావు, రిటైర్డు హెచ్ఎం సత్యారావు పాల్గొని పరామర్శించారు.

నర్సీపట్నంలో.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ప్రత్యేక ప్యాకేజీ అంటూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. గతంలో ఉత్తరాధి రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ప్రకటించి కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించలేదన్నారు. వెంటనే ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ఆర్.అప్పలనాయుడు, ఎన్.శ్రీరామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి పెదబుజ్జి పాల్గొన్నారు.


3 నూకాంబిక ఆలయ వార్షికోత్సవాలు

రావికమతం, న్యూస్‌లీడర్:
కొత్తకోటలో శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ నాలుగో వార్షికోత్సవాలు ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. 3న విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 4న రుద్రహోమం, గ్రామ అరిష్ట నివారణ హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఘటాల ఊరేగింపు, భారీ అన్నసమాధాన ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

3న విద్యుత్ వినియోగదారుల సదస్సు

రోలుగుంట, న్యూస్‌లీడర్:
విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును స్థానిక ఉప కేంద్రం వద్ద శనివారం నిర్వహించనున్నట్లు ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే రాజు, ఎంపిపి, జెడ్పీటీసీ సభ్యులతో పాటు తహసీల్దార్ అప్పలనాయుడు, ఎంపిడిఒ శచీదేవి, మండల వ్యవసాయాధికారి విజేత తదితరులు హాజరవుతారన్నారు.

ఘనంగా హోలీ పండగ



ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
హోలీ పండగ పట్టణ పురవీధుల్లో యువజనులు శుక్రవారం ఘనంగా జరుపుతున్నారు. పండగలన్నింటికి యువతను ఉత్సాహంగా పరుగులు తీయించేది హోలీ పండగ. కనిపించిన వారికి రంగులు చల్లులూ కేరింతలు కొడుతూ జరుపుకున్నారు. హోలీని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలకు, కార్యాలయాలకు సెలవు కావడంతో హోలీని ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం 12గంటల వరకు ఈ సంబరాల్లో మునిగారు.

సినిమా హోల్స్ బంద్



ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ ప్రొవైడర్స్ విధానాన్ని మార్చుకోవాలని సినిమా హోలుల యజమానులు చేస్తున్న బంద్ కారణంగా ఎలమంచిలి పట్టణంలో మూడు సినిమా హోళ్ళు శుక్రవారం బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో సీతా చిత్రమందిర్, తులసీ చిత్రమందిర్, పరమేశ్వరి థియేటర్లలో బంద్ పాటించడంతో వచ్చిన ప్రేక్షకులు వేనుదిరిగారు. డిజిటల్ వ్యవస్థ వచ్చిన తరువాత సినీ యజమానులు నష్టాల చవిచూస్తున్న కారణంగా డిజిటల్ వ్యవస్థలో మార్పులు తెచ్చి తమను ఆదుకోవాలని తులసీ, సీతా థియేటర్ల మేనేజర్ కోదండరామ్ అన్నారు. థియేటర్లు మూత పడడంతో శుక్రవారం హోలీ హోలీడే ఉత్సాహాన్ని పొందడంలో యువకులు, విద్యార్థులు థియేటర్లకు వద్దకు వచ్చి నిరుత్సాహంగా వెనుదిరిగారు.

సంపత్ వినాయక వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో శుక్రవారం ఉదయం శ్రీసంపత్ వినాయక ఆరవ వార్షికోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రధాన పూజారి పెద్దింటి రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ వినాయకుడికి, లక్ష్మీదేవి విగ్రహానికి, సరస్వతీదేవి విగ్రహానికి చీడికాడ జెడ్పీటీసీ పి.సత్యవతి, పీవీజీ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, ఎం.కోడూరు పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లవిల్లి వరహామూర్తి, చింతా మూర్తి, డీఏ సన్యాసిరావు, దాసరి రమణ, పడాల కొండలరావు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు విశిష్ట సేవలు



అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు గ్రామీణ తపాల జీవితా బీమా ఒక వరం వంటిందని రాష్ట్ర చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె. బాల సుబ్రహ్మణ్యన్ అన్నారు. నిదానందొడ్డి వీవీ రమణ రైతుభారతి కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం జరిగిన పోస్టల్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తపాలాశాఖ ప్రజలకు అనేక రకాల సేవలందిస్తుందన్నారు. అనేక విధాల పొదుపు పథకాలు, తపాలా జీవిత బీమా పథకాలు అందిస్తుందని సుబ్రహ్మణ్యన్ అన్నారు. అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటిండెంట్ కెవిఎల్ నాయుడు మాట్లాడుతూ పోస్టల్ విభాగం ద్వారా ప్రజలకు అనేక పథకాలు చేరవేశామన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ స్టేడియం నుంచి పోస్టల్ ఉద్యోగులు సభా వేదిక రైతు భారతి వరకు భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కెవివి సత్యనారాయణ, కెవిడి సాగర్, విల్లూరి సత్యనారాయణ, గట్టి బ్రహ్మాజీ, పోస్టల్ ఇన్స్పెక్టర్లు, బ్రాంచి పోస్టుమాస్టర్లు, గ్రామీణ డాక్ సిబ్బంది పాల్గొన్నారు.

4న రాజగోపురానికి శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి రాజగోపురం శంకుస్థాపన ఈ నెల నాల్గొవ తేదీ ఉదయం నాలుగు గంటల 21 నిముషాలకు చేయనున్నట్టు స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం అమ్మవారి ఆలయం వద్ద దేవాదాయశాఖ ఇంజినీరింగ్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో రాజగోపురం నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం రాజగోపురం నిర్మాణ పనులను ఏ విధంగా చేపట్టారో అదేవిధంగా ఇక్కడ నూకాంబిక అమ్మవారి రాజగోపురం చేపట్టడం జరుగుతుందన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రాకార మండపం ఏవిధంగా ఉందో అదేవిధంగా ఇక్కడ ఆలయ ప్రాకార మండపాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తన ఎమ్మెల్యే గ్రాంటు నుంచి ఆలయం పక్కన కోటి రూపాయలు వ్యయంతో భక్తులు వంటలు చేసుకునేందుకు షెడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రెండు కోట్ల 75 లక్షల రూపాయలతో కొత్త అమావాస్య జాతర అనంతరం ప్రాకార మండపం, అలివేట్టి మండపం కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కొత్త అమావాస్య పండగ నాటికి ఐదు అడుగుల ఎత్తు పనులను చేపట్టే ఆలోచనతో ఉన్నట్లుగా ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి మాజీ చైర్మన్లు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు సూచనలు, సలహాలను తీసుకొని మరింత నూకాంబిక ఆలయాన్ని అభివృద్ధిపరచనున్నట్టు ఎమ్మెల్యే పీలా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుజాత, సపతి ఐఎస్ రాజు, దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డీఈ సైదా, ఏఈ కృష్ణ, దేవస్థానం మాజీ చైర్మన్లు కొణతాల వెంకటరావు, పీలా వెంకట జగ్గారావు, డాక్టర్ కేకేవీవి నారాయణరావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, ఆడారి జగన్నాథరావు, కొణతాల జగ్గారావునాయుడు, పార్టీ నాయకులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, కాండ్రేగుల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జీవితాలను తీర్చిదిద్దేవి గ్రంథాలయాలే

చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె. సుబ్రహ్మణ్యన్



ప్రసంగిస్తున్న చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె. సుబ్రహ్మణ్యన్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
జ్ఞాన సముపార్జన సాధనకు, జీవితాలను తీర్చిదిద్ద గల శక్తి గ్రంథాలయాలకు మాత్రమే ఉందని పోస్టల్ శాఖ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె. బాల సుబ్రహ్మణ్యన్ (ఏపీ సర్కిల్) పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని గురువారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుస్తకం, గ్రంథాలయాన్ని మించిన స్నేహితులు లేరన్నారు. పుస్తకాన్ని ప్రేమించినవాడే నిజమైన పాఠకుడు అన్నారు. మారుతున్న స్పీడు యుగం, పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో 75 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని ఇ-గ్రంథాలయంగా తీర్చిదిద్దడమే కాకుండా యువతకు మార్గదర్శిగా శ్రీ గౌరీ గ్రంథాలయం నిలిచిందన్నారు. ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రంథాలయ నిర్వాహకులను ఆయన అభినందించారు. పఠనాశక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ గ్రంథాలయాలకు ఆదరణ తగ్గలేదని అందుకు నిదర్శనం శ్రీ గౌరీ గ్రంథాలయమేనని ఆయన కొనియాడారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, సమాజం పట్ల బాధ్యతను గ్రంథాలయాలు పెంచుతాయన్నారు. విద్యార్థి దశ నుంచి సామాజిక అంశాలపై అవగాహన, పోటీతత్వం అలవర్చుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయంలో మహిళా, బాలల, పోటీ పరీక్షలు, పత్రికలు విభాగాలను, పూర్వపు చరిత్ర పుస్తకాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్‌శాఖ సూపరింటెండెంట్ కెవిఎల్ నాయుడు, గ్రంథాలయ అధ్యక్ష, కార్యదర్శులు మళ్ల సత్యనారాయణ, కాండ్రేగుల వెంకటరమణ, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు బిఆర్ఎస్ అప్పలస్వామినాయుడు, బొడ్డేడ అప్పలనరసయ్య, పోస్టల్‌శాఖ ప్రతినిధులు కెవి.నాయుడు, గట్టి బ్రహ్మజీ, పాఠకులు పాల్గొన్నారు.

కళాసీ కొడుకు అమెరికాలో శాస్త్రవేత్త



తల్లిదండ్రులు గంగరాజు, కనకలతో అప్పారావు

మాడుగుల, న్యూస్‌లీడర్:
తండ్రి మూటలు మోస్తూ పడుతున్న కష్టాన్ని గుర్తించి ఎలాగైనా ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలనే పట్టుదలతో ప్రస్తుతం అమెరికాలో మూడు సంవత్సరాలుగా శస్త్రవేత్తగా పరిశోధనలు చేస్తున్నాడు ద్రాక్షారపు అప్పారావు. మాడుగుల గ్రామానికి చెందిన ద్రాక్షారపు గంగరాజు, కనక దంపతుల రెండవ కుమారుడు అప్పారావు కష్టపడి చదివి అమెరికాలో రసాయినిక శాస్త్రంలో శాస్త్రవేత్తగా పరిశోధనలు చేస్తూ ప్రస్తుతం మాడుగులలో తల్లిదండ్రులను కలుసుకోవాలని వచ్చానని న్యూస్‌లీడర్‌కు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఆర్‌సీఎం పాఠశాలలోను, ఎనిమిది నుంచి పదవ తరగతి వరకు జిల్లా పాఠశాలలోను, ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోను, చోడవరంలో డిగ్రీ విద్యనభ్యసించానన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో రసాయినిక శాస్త్రంలో పీజీ చేశానని చెప్పారు. తదనంతరం నెదర్లాండ్‌లో నాలుగు సంవత్సరాలు పీహెచ్‌డీ చేసి ఒక సంవత్సర కాలంలో పోస్టు డాక్టరేట్ చేశానని చెప్పారు. ప్రస్తుతం అమెరికాలో శాస్త్రవేత్తగా పనిచేస్తూ తన గురువులైన వెస్లీ బ్రౌన్, బెన్ ఫెరింగా దగ్గర పరిశోధనలు వారితో కలిసి చేస్తున్నామని చెప్పారు. తన గురువైన బెన్ ఫెరింగాకు 2016లో అమెరికా ప్రభుత్వం నోబెల్ బహుమతి అందించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. చదువు పూర్తయిన వెంటనే కొన్నాళ్ళు పాటు విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం జరిగిందని, అలా వచ్చిన సంపాదనతోనే చదువుకొని ఈ స్థాయికి వచ్చానని చెప్పారు. ఇంకా కొన్ని రోజులు మాడుగులలో ఉండి అమెరికా వెళ్తానని అన్నారు.


పలకరింపుపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
శిశువులు, పిల్లలకు పుట్టుకతో వచ్చే అంగవైకల్యం, గ్రహణం మొర్రి వంటి లోపాలను గుర్తించి వారికి తగిన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టామని తుమ్మపాల పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ అన్నారు. తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పలకరింపు పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తల సహకారంతో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించి పిల్లల్లో వయసు తగ్గ బరువు, ఎత్తు లేని వారి పేర్లను నమోదు చేసి వారికి అవసరమైన వైద్యసదుపాయాన్ని పీహెచ్‌సీలో గాని, జిల్లాస్థాయి పరిధిలో గల డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్‌వేషన్ సెంటర్ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఎస్.సుజాత, సీహెచ్‌వో ఎం.రాణి, ఆరోగ్య పర్యవే క్షకుడు ఆర్.తిరుపతిరావు, ఆరోగ్య పర్యవేక్షకురాలు ఎం.అప్పలనర్సమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవ వేడుకలు



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న పరుచూరి భాస్కరరావు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
పట్టణంలోని లక్ష్మీదేవిపేట పాత్రుడుకాలనీలో ఉన్న శ్రీ సంపత్ వినాయక ఆలయ పదవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని పరుచూరి భాస్కరరావు ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే గొల్లప్రోలు భక్తబృందంచే భజనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం సహస్ర గరిక వేరుతో పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

3న మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, న్యూస్‌లీడర్: మండల కేంద్రమైన నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం మండల పరిషత్ సమావేశం నిర్వహించబడునని మండల అభివృద్ధి అధికారి పి.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారుల, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

అయ్యప్పస్వామి ఆలయం 24వ వార్షికోత్సవం



హోమంలు నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అయ్యప్పస్వామి ఆలయం 24వ వార్షికోత్సవం శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మండపంలో హోమంలు, పూజలు, భజనలు ఏర్పాటు చేశారు. ఉదయం ఐదు గంటలకు నిత్యార్చనలు, అభిషేకాలు, ఎనిమిది గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పరిషత్ రక్షసూత్రదారణ, మండప ఆవాహనం, తొమ్మిది గంటలకు మహా పాసుపత అభిషేకం, మహమృత్యుంజయ హోమం, మూల మంత్ర హోమం, సహస్ర పుష్పార్చన, సాయంత్రం ఆరు గంటలకు అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని వారిచే భక్తి సంకీర్తనలు, ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ, అనంతరం పడి వెలిగించుట, నీరాజన మంత్ర పుష్పములు, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్పస్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కటకం లక్ష్మణరావు, వివిఎస్‌కె పేర్రాజు, ఉప్పల శ్రీను, సత్యవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని అన్నసమారాధన నిర్వహించారు.


వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే బూడి, మాజీ మంత్రి కొణతాల



శ్రీవారికి పూజలు చేస్తున్న కొణతాల

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
వడ్డాది వెంకన్న కళ్యాణోత్సవాలలో నాగవల్లి సందర్భంగా శుక్రవారం గ్రామంలోని రహదారులు, మెట్ల మార్గం, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. శుక్రవారం పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకుని పూజలు జరిపారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు బూడి ముత్యాల నాయుడు, కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీలు శ్రీవారిని దర్శించుకుని పూజలు జరిపారు. ధర్మకర్త దొండా కన్నబాబు, అర్చకులు, దేవాదాయ అధికారులు వీరికి స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించి ఆశీర్వచనాలు, ప్రసాదాలు అందించారు. నాగవల్లి సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున శ్రీవారి దర్శనానికి బారులు తీరారు. నమో వెంకటేశా, గోవింద నామస్మరణలతో గిరిజాంబగిరి మారుమ్రోగింది. గ్రామమంతా భక్తుల రాకతో సంద డిగా మారింది. గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. దారిపొడవునా భక్తులకు స్థానిక యువజనసంఘాలు, వర్తక సంఘాలు, వెంకటేశ్వర వర్తక సంఘం, పొగాకు వర్తకం సంఘం వారు ఉచిత ప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించారు. ఆలయం వద్ద అన్నదానం సత్రాలు కిక్కిరిసాయి. నాలుగు రోడ్ల కూడలినుండి వెంకన్న ఆలయం వరకు రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ట్రాఫిక్‌ను నియంత్రించడానికి పోలీసులు ఇబ్బందిపడ్డారు.

నిబంధనలు ఉల్లంఘన



తెరిచిన పాఠశాలలు

సబ్బవరం, న్యూస్‌లీడర్:
ఏ పబ్లిక్ హోలీడే అయిన సరే సబ్బవరంలో అన్ని పాఠశాలలకు సెలవు ఇస్తే రెండు ప్రైవేట్ పాఠశాలలు మాత్రం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం శుక్రవారం హోలీ పండగ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు సెలవుదినంగా ప్రకటించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను భేఖాతరు చేస్తే మండలంలోని కొన్ని ప్రైవేటు స్కూళ్ల యధావిధిగా తెరచి విధులు నిర్వహిస్తున్నాయి. ఇందులో ప్రతిభ, మథర్ పబ్లిక్ పాఠశాలలు శుక్రవారం తెరచి విధులు నిర్వహించారు. ఈ విషయమై స్థానిక ఎంఈవో ఆర్ఆర్‌కె నర్సింగరావును వివరణ కోరగా ప్రభుత్వం ఇచ్చిన సెలవులకు సంబంధిత ఆదేశాలు జారీ చేసినా అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సమాచారం అందించామన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాలకు భేఖాతరు చేస్తూ పాఠశాలలు తెరిచిన యాజమానంపై డీఈవో చర్యలు తీసుకోవాలని ఎంఈవో ఆర్ఆర్‌కె నర్సింహమూర్తి తెలియజేశారు.

శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని నర్సింగబిల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణారావు, జెడ్పీటీసీ సభ్యురాలు మలసాల ధనమ్మ దంపతులు ఇద్దరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం జరిపించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి భక్తులకు భరీ అన్నసమారాధన రమణరావు సొంతనిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దేవస్థానం నిర్వాహకులు, మాజీ జెడ్పీటీసీ పొనగంటి నూకరాజు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ అందే రమణ తదితరులు పాల్గొన్నారు.